# బలగం TV
BALAGAM
నిజమే మా బలం..ప్రజలే మా బలగం
BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com
హైదరాబాద్ మంగళవారం 08, సెప్టెంబర్-2026 balagamtv100@gmail.com పేజీలు-8


## స్పీకర్ గడ్డం ప్రసాద్ కంటతడి



వివరాలు 2లో..

## క్షమాపణ చెప్పేదాకా వదలం..



వివరాలు 3లో..

# రేవంత్ ఆదేశాలతోనే పోలీసు జులుం

- సీఎంకు మహిళలంటే గౌరవం లేదు
- మోదీ, అదానీ టీషర్ట్‌తో రాహుల్ పార్లమెంట్‌కు వెళ్లలేదా?
- ఆయనకో న్యాయం.. మాకో న్యాయమా?
- ఏం పాపం చేశామని మాపై దాడి
- శాసనసభా? రౌడీ రాజ్యమా?
- సర్కార్‌పై ఎమ్మెల్యేలు సబితారెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి, కోవ లక్ష్మి ధ్వజం



హైదరాబాద్, సెప్టెంబర్ 07: 'ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మహిళలంటే గౌరవం లేదు. అందుకే పోలీసులతో మాపై దాడి చేయించారు. మా మహిళా ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి చీరపట్టుకొని లాగారు. నా గొంతుపట్టుకొని దాడికి యత్నించారు' అంటూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ఆరోపించారు. సీఎం ఆదేశాలతోనే పోలీసులు అతిగా ప్రవర్తించారని ధ్వజమెత్తారు. వారి ప్రవర్తన చూస్తే పోలీసులా? వారి ముసుగులో ఉన్న గూండాలా? అనే అనుమానం కలుగుతున్నదన్నారు. సోమవారం తెలంగాణ భవన్‌లో సబితారెడ్డి మీడియాతో మాట్లాడారు. మిగతా 3లో..

# ఎమ్మెల్యేలను అడ్డుకుంటరా?

- ఆ అధికారం పోలీసులకు లేనేలేదు: హైకోర్టు
- అసెంబ్లీ ఆవరణలో సభ్యుల్ని ఎలా నిరోధిస్తారు?
- నిబంధనల అమలు అధికారం అసెంబ్లీ స్పీకర్‌దే
- పోలీసుల చర్యపై రాష్ట్ర హైకోర్టు తీవ్ర ఆగ్రహం
- ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దని డీజీపీకి ఆదేశం
- అడ్డుకున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని
- హోంశాఖ ముఖ్య కార్యదర్శికి ఆదేశాలు జారీ



హైదరాబాద్, సెప్టెంబర్ 07: బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీలోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడంపై హైకోర్టు తీవ్రంగా స్పందించింది. చట్టసభల సభ్యులు అసెంబ్లీలోకి వెళ్లకుండా నిరోధించే అధికారం పోలీసులకు లేదనిస్పష్టం చేసింది. అసెంబ్లీ ఆవరణలో నిబంధనల ఉల్లంఘనలు జరిగితే చర్యలు తీసుకోవాల్సింది స్పీకర్ మాత్రమేనని, పోలీసులు కానేకాదని తేల్చిచెప్పింది. సోమవారం అసెంబ్లీ వద్ద ఎమ్మెల్యేలను అడ్డుకున్న పోలీసులపై విచారణ జరిపి, బాధ్యులైన అధికారులను గుర్తించి చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆదేశించింది. తీసుకున్న చర్యలపై కోర్టుకు నివేదిక సమర్పించాలని ఆదేశించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు శాసనసభ సమావేశాలకు హాజరయ్యేందుకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారని, విచక్షణారహితంగా వ్యవహరించారంటూ బీఆర్ఎస్ పక్ష ఉప నాయకుడు తలసాని శ్రీనివాస్‌యాదవ్ సోమవారం హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు.

## చుట్టుముట్టిన ఫెడ్ భయాలు



- భారీ నష్టాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు

3లో..

# రేవంత్ డైవర్షన్ డ్రామా!

- అసమర్థ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత
- సభలో సమాధానం చెప్పాల్సి వస్తుందని భయం
- 'బర్తరఫ్'లపై పార్టీలో అంతర్గతంగా అలజడి
- ప్రజల దృష్టి మరల్చేందుకు సీఎం కొత్త నాటకం
- ప్రతిపక్ష ప్రజాప్రతినిధులపై పోలీసుల దాష్టీకం



వరంగల్, సెప్టెంబర్ 7 : కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ పూరించిన సమరశంఖంతో ఊరూవాడా నిద్రలేచింది. రేవంత్‌రెడ్డి సర్కార్‌పై ప్రజావ్యతిరేకత తీవ్రరూపం దాల్చింది. ఒకవైపు 22-ఏ నిషేధిత జాబితా గొడవ, ఉద్యోగుల ఆందోళన, మరోవైపు జాబ్ క్యాలెండర్ పేరుతో మోసంపై నిరుద్యోగుల నిరసనలు, అనాలోచితంగా తెచ్చిన జీవో రద్దు చేయాలని పాలిటెక్నిక్ విద్యార్థుల ధర్నాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం విద్యార్థుల రగడ, పుండుమీద కారం చల్లినట్టుగా పొంచిఉన్న వ్యవసాయ సంక్షోభం, తాజాగా బీసీ మహిళా మంత్రి కొండా సురేఖను మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయడం.. ఇలా రాష్ట్రంలో అన్ని రంగాల నుంచి వ్యక్తమవుతున్న ప్రజావ్యతిరేకత నుంచి ఎట్లా బయటపడాలి? అని కాంగ్రెస్ సర్కార్ తర్జనభర్జన పడుతున్నది. నీళ్లు ఉన్నా ఇవ్వని ప్రభుత్వ అసమర్థతను నిగ్గుతేల్చేందుకు లక్షలాది మంది రైతులతో కలిసి వస్తానన్న కేసీఆర్ హెచ్చరికతో సీఎం రేవంత్‌రెడ్డి ఉక్కిరిబిక్కిరి అయ్యారు. ఎప్పటిమాదిరిగానే ప్రజల దృష్టిని మళ్లించేందుకు డైవర్షన్ డ్రామా మొదలుపెట్టారు. అందులో భాగమే సోమవారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా జరిగిన పరిణామాలు.ప్రతిపక్షంపై అక్కసుతోనే..ప్రభుత్వంగా కాంగ్రెస్, సారథిగా రేవంత్‌రెడ్డి వైఫల్యాలను ఎండగడుతున్నారన్న అక్కసుతోనే బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై అసెంబ్లీ సాక్షిగా ముష్టిఘాతాలకు తెగబడ్డారనేది సుస్పష్టం. విపక్షం అడిగే ప్రశ్నలకు, లేవనెత్తే అంశాలకు సమాధానం చెప్పలేక.. వారిని సభలోకే రానీయకుండా చేసిన తీరుపై విమర్శలొస్తున్నాయి. 'ఎన్నిరోజులైనా సరే సభ నిర్వహిస్తాం. సభకు రావాలి, అక్కడే తేల్చుకుందాం' అంటూ బహిరంగ వేదికల్లో భీకర ప్రకటనలు చేసే సీఎం రేవంత్‌రెడ్డి, తీరా విపక్ష సభ్యులను సభకే రాకుండా అడ్డుకోవటం మిగతా 3లో..

## రాక్షస రాజ్యంలో రౌడీ జులుం



- బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై పోలీసుల దమనకాండ
- అరాచక పాలనపై ఆగ్రహజ్వాలలు
- రేవంత్ నిరంకుశత్వంపై అట్టుడికిన సిటీ
- నినాదాలతో దద్దరిల్లిన గన్‌పార్కు
- నియోజకవర్గాల్లో హోరెత్తిన నిరసనలు
- హక్కులు కాలరాస్తే సహించేదిలేదంటూ.. సర్కార్‌ను హెచ్చరించిన గులాబీ శ్రేణులు
- అమర్యాదగా ప్రవర్తించడంపై అభ్యంతరం
- ముఖ్యమంత్రి దిష్టిబొమ్మల దహనాలు

వివరాలు 2లో..

## అసెంబ్లీలో మీడియాపై ఆంక్షలు



- లాబీల్లోకి రాకుండా నిషేధం
- మంత్రుల చాంబర్ల వైపు వెళ్లకుండా తలుపులు
- జర్నలిస్టులు వస్తే తమకు అసౌకర్యమని స్పీకర్‌కు మంత్రుల మూకుమ్మడి ఫిర్యాదు వివరాలు 3లో..

## సర్కార్‌పై నిరుద్యోగుల కన్నెర్ర



- అడ్డుకున్న పోలీసులు

హైదరాబాద్, సెప్టెంబర్ 07:ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే.. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మూడేండ్లు అవుతున్నా ఆ హామీని ఎందుకు నెరవేర్చలేదని నిరుద్యోగులు కాంగ్రెస్ ప్రభుత్వంపై కన్నెర్ర చేశారు. సోమవారం నిర్వహించిన అసెంబ్లీ ముట్టడికి వేలాదిగా తరలివచ్చిన నిరుద్యోగులను పోలీసులు ఎక్కడికక్కడే అడ్డుకున్నారు. ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం నినదిస్తున్న నిరుద్యోగుల గొంతు నొక్కేశారు. ఈడ్చిపడేసి పోలీస్ వ్యాన్లలోకి ఎక్కించారు.కొత్త జాబ్‌క్యాలెండర్ ప్రకటించాలి..నిరుద్యోగులు మాట్లాడుతూ.. 'పాత జాబ్ క్యాలెండర్ రద్దు చేసి, కొత్త జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి. కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలి. నిరుద్యోగ భృతిని అమలుచేయాలి. పోలీసు శాఖలో ప్రస్తుతం ప్రతిపాదించిన పోస్టులను 20 వేలకు పెంచాలి. ప్రభుత్వ ఉద్యోగాలకు వయోపరిమితి పెంచాలి' అని డిమాండ్ చేశారు.

## వైద్యులపై దాడి చేస్తే వెంటనే అరెస్టు..

### సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 07: మహారాష్ట్రలో వైద్యులు, దవాఖాన సిబ్బందిపై రాజకీయ నాయకుల దాడి ఘటనలపై సుప్రీంకోర్టు సోమవారం తీవ్ర ఆగ్రహం ప్రకటించింది. ఇటువంటి కేసులను తేలికగా పరిగణించలేమని, ఇందులో ప్రమేయం ఉన్నవారిని వెంటనే అదుపులోకి తీసుకోవాలని, వారిని స్వేచ్ఛగా తిరగనివ్వకూడదని సుప్రీంకోర్టు పేర్కొంది. మహారాష్ట్రలోని పాల్ఘర్‌లో ఆదివారం ఒక దవాఖానలో శివసేన కార్యకర్తలు ఒక రిసెప్షనిస్ట్‌ను చెంపదెబ్బ కొట్టి, ఒక మహిళా ఉద్యోగిని బెదిరించినట్టు ఆరోపణలు వచ్చిన ఘటన నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. థాణెలోని డోంబివ్‌లిలో ఉన్న కేడీఎంసీ శాస్త్రీనగర్ దవాఖానలో వైద్యులు, సిబ్బందిపై దాడి చేశారన్న ఆరోపణలతో జూలై 6న అరెస్టయిన శివసేన కార్పొరేటర్ రమేశ్ సుక్రియ మాత్రే దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా అటువంటి రాజకీయ నాయకులను వెంటనే అరెస్టు చేయాలని, స్వేచ్ఛగా తిరగనివ్వకూడదని సుప్రీంకోర్టు పేర్కొంది. అయితే, బాంబే హైకోర్టు తనకు బెయిల్ మంజూరు చేస్తూ విధించిన కఠినమైన షరతులను సవాలు చేస్తూ మాత్రే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆ షరతులలో ఆయన మహారాష్ట్రలో నివసించకూడదనే ఆదేశం కూడా ఉంది. ఆయన ముంబైని సందర్శించడానికి అనుమతి కోరారు. కాగా, సోమవారం నాటి విచారణ సందర్భంగా ధర్మాసనం చేసిన తీవ్ర వ్యాఖ్యల నేపథ్యంలో మాత్రే తరఫు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి అప్పీలును ఉపసంహరించుకుంటామని కోర్టుకు తెలిపారు. వైద్యులపై దాడుల ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో పరిస్థితి రోజురోజుకూ దిగజారుతున్నది అని రోహత్గీతో జస్టిస్ విక్రమ్ నాథ్ అన్నారు.మీడియాలో వచ్చిన పాల్ఘర్ ఘటనను కూడా ధర్మాసనం ప్రస్తావించింది. నేను నా అప్పీల్‌ను ఉపసంహరించుకోవాలని భావిస్తున్నాను. 10 రోజుల్లో చార్జ్‌షీట్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. నిందితునికి త్వరలోనే శిక్ష పడుతుంది అని రోహత్గి ధర్మాసనానికి తెలిపారు. అతనికి శిక్ష పడనివ్వండి. మాకు దానితో సంబంధం లేదు. కాని ఒక సందేశం సమాజానికి వెళ్లాలి అని ధర్మాసనం స్పష్టం చేసింది. మాత్రేకు బెయిల్ మిగతా 3లో..

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకోవద్దు..



వివరాలు 2లో..

- డీజీపీకి హైకోర్టు కీలక ఆదేశాలు

## పోలీసుల తీరుపై సీరియస్



వివరాలు 2లో..

## ప్రజాస్వామ్య చరిత్రలో చీకటిరోజు : సునీతారెడ్డి



వివరాలు 2లో..

# రేవంత్ సర్కార్ సాగించిన దమనకాండ

- సునీత, సబితకు మద్దతుగా నెటిజన్ల పోస్టులు
- ఈ చర్యలతోనే సర్కార్ కూలుతుందని జోస్యం



హైదరాబాద్, సెప్టెంబర్ 07: బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సబితాఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిపై రేవంత్ సర్కార్ సాగించిన దమన కాండ పై సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు భగ్గుమంటున్నారు. మహిళా నేతలపై దాడులు చేయడం ఏందని కాంగ్రెస్ ప్రభుత్వంపై వేలాది పోస్టులతో దుమ్మెత్తిపోస్తున్నారు. 'గతంలో మీ పార్టీలో మంత్రులుగా పనిచేసిన మహిళలకు.. ఇప్పుడు రేవంత్ ఇస్తున్న గౌరవాన్ని చూస్తున్నారా? రాహుల్ జీ.. ప్రియాంకా జీ?' అంటూ ఎంజీఎం అనే నెటిజన్ ప్రశ్నించారుమహిళా ప్రజాప్రతినిధులపై ఇలాంటి దాడులు జరుగుతుంటే మహిళా కమిషన్, మానవ హక్కుల కమిషన్ ఏం చేస్తున్నాయని కామన్ మ్యాన్ పేరిట ఓ నెటిజన్ ట్వీట్‌చేశారు. మాజీ మంత్రులు అందులోనూ మహిళలు అని కూడా చూడకుండా ఇలా చేయడం ఏమిటని? కేఎస్ శర్మ అనే నెటిజన్ రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీశారు. 'సజ్జనార్ సార్.. ఇదేనా మీ పోలీసింగ్?' అంటూ మోహన్‌నాయక్ అనే నెటిజన్ ప్రశ్నించారు. ఈ ఘటనతో కాంగ్రెస్ సర్కార్ ఈ ఏడాది చివరినాటికి కూలిపోవడం ఖాయమని చికెన్ కీవ్ పేరిట ఓ నెటిజన్ జోస్యం చెప్పారు.

# పోలీసుల తీరుపై సీరియస్



హైదరాబాద్, సెప్టెంబర్ 07: ప్రజలు ఎన్నుకున్న చట్టసభ సభ్యులను శాసనసభలోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడంపై హైకోర్టు ఘాటుగా స్పందించింది. అసెంబ్లీ సమావేశాలకు వెళ్తున్న ఎమ్మెల్యేలను గేటు వద్దే నిలువరించడం ఏమిటని నిలదీసింది. సభలో సభ్యుల ప్రవర్తన, నిబంధనల అమలు, క్రమశిక్షణకు సంబంధించిన వ్యవహారాలపై సర్వాధికారం స్పీకర్‌దేనని, అలాంటప్పుడు పోలీసులు ఎలా జోక్యం చేసుకుంటారని నిప్పులు చెరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ న్యాయవాది మహేశ్‌రాజ్ కల్పించుకొని అసెంబ్లీలోకి వెళ్లే చట్టసభ సభ్యులకు డ్రెస్ కోడ్ ఉన్నదని, ఎమ్మెల్యేలు ధరించిన టీషర్ట్‌లపై ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు ఉండటంతో పోలీసులు అడ్డుకొని ఉండవచ్చునని పేర్కొన్నారు. ఈ వాదనను పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది గండ్ర మోహన్‌రావు తీవ్రంగా తప్పుబట్టారు. ఎమ్మెల్యేలు శాసనసభకు వెళ్లేందుకు డ్రెస్‌కోడ్ ఏమీ లేదని, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ కూడా టీషర్ట్ ధరించి వెళ్లారని గుర్తుచేశారు. ఒకవేళ అలాంటిదేమైనా ఉంటే చర్యలు తీసుకోవాల్సింది స్పీకర్ మాత్రమేనని స్పష్టంచేశారు. దీనిపై ప్రభుత్వ న్యాయవాది కల్పించుకొని, టీషర్ట్‌పై ప్రభుత్వ వ్యతిరేక నినాదాలున్నాయని చెప్పారు. దీంతో 'రాహుల్ గాంధీ సైతం ప్లకార్డులతో పార్లమెంట్‌లో నిరసన తెలిపారు' అని గండ్ర వాదించారు. ఈ దశలో న్యాయమూర్తి జస్టిస్ మాధవీదేవి కల్పించుకొని.. పురుష శాసనసభ్యులు నల్ల టీషర్ట్ ధరించగా, మహిళా ఎమ్మెల్యేలు చీరలు ధరించి ఉన్నారు కదా? అని ప్రశ్నించారు. ఈ సమయంలోనే ప్రభుత్వ న్యాయవాది స్పందిస్తూ.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీలోకి వెళ్లేందుకు పోలీసులు అనుమతించారని చెప్పారు. దీంతో ధర్మాసనం మండిపడింది. 'అసెంబ్లీ ఆవరణ కూడా స్పీకర్ పరిధిలో ఉంటుంది. సర్వాధికారాలు స్పీకర్‌వే అయినప్పుడు మీరు (పోలీసులు) ఎమ్మెల్యేలను అసెంబ్లీ ఆవరణలోకి వెళ్లేందుకు అనుమతివ్వడం ఏమిటి?' అని ప్రశ్నించింది. 'అసెంబ్లీ వద్ద రక్షణ వ్యవహారాలను మా త్రమే పర్యవేక్షించే పోలీసులు.. ఎమ్మెల్యేలను సభలోకి వెళ్లేందుకు అనుమతించాలో లేదో నిర్ణయించే స్థాయికి చేరుతారా? స్పీకర్ అధికారాలను మీరెలా చేతుల్లోకి తీసుకుంటారు?' అని నిలదీసింది.

# సర్ గడువు పొడిగింపు..



- అక్టోబర్ 7 వరకు అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ

హైదరాబాద్, సెప్టెంబర్ 07: భారత ఎన్నికల సంఘం(ఈసీఐ) తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) కార్యక్రమ షెడ్యూల్ సవరించింది. నోటీసుల జారీ, అభ్యంతరాలు, ఫిర్యాదులు దాఖలు చేసే గడువును నవంబర్ 5వ తేదీవరకు పొడిగించింది. సవరించిన వివరాలతో తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి(సీఈవో) కార్యాలయం సోమవారం ప్రకటన విడుదల చేశారు. అభ్యంతరాలు, ఫిర్యాదులు దాఖలు చేసే గడువు పాత షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు ఉండగా, ఈ గడువును అక్టోబర్ 7వరకు పొడిగించారు. నోటీసు జారీ, ఫిర్యాదులు, అభ్యంతరాల పరిష్కారానికి గతంలో గడువు ఆగస్టు 17 నుంచి అక్టోబర్ 15 వరకు ఉండగా, నవంబర్ ఐదో తేదీకి సవరించారు. ఓటర్ల తుది జాబితా ప్రచురణ తేదీ అక్టోబర్ 19 ఉండగా, ఇప్పుడు నవంబర్ 9వ తేదీకి పెంచారు.

### విచారణ వేగవంతం చేయాలి : సీఈవో

'సర్' ప్రక్రియలో భాగంగా జారీ చేస్తున్న ప్రతి నోటీసును సంబంధిత ఓటరుకు బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్‌వో) స్వయంగా అందజేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి (సీఈవో) సీ సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. ఓటర్ల సందేహాలు, సమస్యలను పరిష్కరించేందుకు ఈఆర్వో, డీఈవో స్థాయిలో హెల్ప్‌డెస్‌లను అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

# ఆదిలాబాద్‌లో మాజీ మంత్రి జోగు రామన్న అరెస్టు



హైదరాబాద్, సెప్టెంబర్ 07: బీఆర్ఎస్ఎ మ్మెల్యేల అక్రమ అరెస్టులను నిరసిస్తూ ఆదిలాబాద్ పట్టణంలోని నిర్మల్, ఆదిలాబాద్ రహదారిపై మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్నను పోలీసులు అరెస్టు చేయడానికి ప్రయత్నం చేయగా బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అడ్డుకున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగి ఉద్రిక్తత చోటుచేసుకుంది. మాజీ మంత్రిని అరెస్టు చేసిన పోలీసులు వాహనంలో తరలిస్తుండగా బీఆర్ఎస్ కార్యకర్తలు వాహనానికి అడ్డుగా నిలిచారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు బీఆర్ఎస్ కార్యకర్తలను పక్కకు జరిపి వాహనాన్ని ముందుకు తీసుకుపోతుండగా మరో పలుమార్లు అడ్డుకున్నారు.

మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన తెలుపుతుంటే వారిపై దౌర్జన్యం చేయ డం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేం తవరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగుతాయని వెల్లడించారు.

# రాక్షస రాజ్యంలో రౌడీ జులుం

- బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై పోలీసుల దమనకాండ
- అరాచక పాలనపై ఆగ్రహజ్వాలలు
- రేవంత్ నిరంకుశత్వంపై అట్టుడికిన సిటీ
- నినాదాలతో దద్దరిల్లిన గన్‌పార్కునియోజకవర్గాల్లో హోరెత్తిన నిరసనలు
- హక్కులు కాలరాస్తే సహించేదిలేదంటూ.. సర్కార్‌ను హెచ్చరించిన గులాబీ శ్రేణులు
- అమర్యాదగా ప్రవర్తించడంపై అభ్యంతరం
- ముఖ్యమంత్రి దిష్టిబొమ్మల దహనాలు



హైదరాబాద్, సెప్టెంబర్ 07: రాక్షస రాజ్యంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయింది.. ప్రశ్నించే గొంతులను నొక్కేసేందుకు కాంగ్రెస్ సర్కార్ రౌడీయిజానికి పాల్పడింది. ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతున్న బీఆర్ఎస్ శాసనసభ్యులపై అసెంబ్లీ వేదికగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నేరుగా దౌర్జన్యానికి దిగింది. ఈ నిరంకుశ వైఖరిపై సోమవారం గ్రేటర్‌వ్యాప్తంగా ఆగ్రహజ్వాలలు ఎగిసిపడ్డాయి. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై దమనకాండను ఖండిస్తూ.. చేసిన రణ నినాదాలతో చారిత్రాత్మక గన్ పారు అమరవీరుల స్తూపం, తెలంగాణ భవన్ పరిసర ప్రాంతాలు ప్రతిధ్వనించాయి. సీఎం దిష్టిబొమ్మల దహనాలతో నగరం అట్టుడికింది. 'కాంగ్రెస్ రౌడీ రాజ్యం పోవాలి.. కాంగ్రెస్ అరాచకం నశించాలి.. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి' అంటూ బీఆర్ఎస్ శ్రేణులు, మహిళా నాయకులు భారీ ఎత్తున నినాదాలు చేశారు. ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు అసెంబ్లీకి వెళ్తున్న మహిళా ఎమ్మెల్యేల పట్ల కూడా పోలీసులు రౌడీల్లా వ్యవహరించి అవమానించడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తమైంది. పోలీసుల దాడిలో గాయపడిన ఎమ్మెల్యేలను చికిత్సకు నిమ్స్‌కి వెళ్లేందుకు సైతం అడ్డుకున్న తీరు దారుణమంటూ.. అక్రమ అరెస్టులతో భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తే ఊరుకునేది లేదని, గుణపాఠం చెబుతామని బీఆర్ఎస్ శ్రేణులు హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై కాంగ్రెస్ ప్రభుత్వం దమనకాండను ఖండిస్తూ.. హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల్లో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపారు. గాజులరామారం, చింతల్, జీడిమెట్ల తదితర ప్రాంతాల్లో సీఎం దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ ప్రభుత్వ 1000 రోజుల దగా పాలనపై



అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలపై చర్చించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మహిళా ప్రజాప్రతినిధులను అడ్డుకోవడం దుర్మార్గమన్నారు.

# అసెంబ్లీ ఎదుటే దుశ్శాసన పర్వం



హైదరాబాద్,సెప్టెంబర్ 07: తెలంగాణ శాసనసభ ప్రాంగణంలోనే ప్రజాప్రతినిధుల హకులు ఖాకీ బూట్ల కింద నలిగిపోయిన దారుణ దృశ్యాలు యావత్ రాష్ట్రాన్ని నిర్ఘాంతపరిచాయి. తెలంగాణ ప్రజాస్వామ్య చరిత్రలోనే మునుపెన్నడూ చూడని రీతిలో, చట్టసభల ముంగిట ప్రభుత్వ బలగాల కర్కశత్వం హద్దులు దాటింది. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు అసెంబ్లీకి బయలుదేరిన బీఆర్ఎస్ శాసనసభ్యులపై రేవం త్‌రెడ్డి సాయుధ దళాలు సామూహికంగా భౌతిక దాడికి దిగాయి. మాజీ మంత్రి, ఎమ్మెల్యే సునీతాల క్ష్మారెడ్డి చీర పట్టుకొని విచక్షణారహితంగా లాగిన తీరు.. బూటు కాళ్లతో తొకుతూ నెట్టివేయడం. మాజీ హోంమంత్రి సబితాఇంద్రారెడ్డిని మగ పోలీసులు జుటు టపట్టుకొని గుంజేయడం, ఆమె గొంతు పిసికే ప్రయత్నం చేయడం, కేటీఆర్ మీద పడి రక్కిన తీరు, హరీశ్ రావును రోడ్డు మీద పడేసి తొక్కిన రాక్షస ప్రవర్తన.. ఇలా ప్రతి దృశ్యం ప్ర శ్నించే గొంతుకలను భౌతిక దాడులు, నిర్బంధా లతో మూయించవచ్చనే రేవంత్‌రెడ్డి ఫ్యూడల్ ఆలోచనకు అద్దం పట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమల్లో వైఫల్యాలను ఎండగడుతూ 'హామీల అమలులో కాంగ్రెస్ వైఫ ల్యం.. వెయ్యి రోజులపాలన నిష్ఫలం' అని రాసి ఉన్న నల్ల టీషర్టులను ధరించి శాంతియుతంగా అసెంబ్లీలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించిన ఎమ్మెల్యేలను రేవంత్‌రెడ్డి ఉసిగొల్పిన వేలాది మంది పోలీసులు చుట్టుముట్టారు. ఈ సందర్భంగా నల్ల టీషర్టుల మీద అభ్యంతరకర రాతలు ఉన్నాయని డీసీపీ శిల్పవల్లి ఆక్షేపిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేల, ఎమ్మెల్సీల టీ షర్టులను విప్పించారు. అసెంబ్లీలోకి వెళ్లే హకు తమకు లేదా? అంటూ ఎమ్మెల్యేలు ప్రశ్నిస్తున్న తరుణంలో సహనం కోల్పోయిన పోలీసులు బలప్రయోగానికి దిగడంతో హింసాత్మక రూపం దాల్చింది. గౌరవ ఎమ్మెల్యేలను చట్టసభల ప్రాంగణం ముందే రోడ్లపై ఈడ్చి పారేయడం, దుస్తులు లాగి, చొక్కాలు చింపి, మెడలు పట్టి తోసేయడం వంటి అత్యంత హేయమైన చర్యలు తెలంగాణ రాజకీయ చరిత్రలోనే చీకటి అధ్యాయంగా నిలిచాయి.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ కంటతడి

- అసెంబ్లీలో మంత్రి సీతక్క మాట్లాడుతుండగా భావోద్వేగం
- సభకు అవమానం : సీఎం
- కేసీఆర్ స్పందించాలి: దుద్దిళ్ల



హైదరాబాద్, సెప్టెంబర్ 07: అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కంటతడి పెట్టుకున్నా రు. మంత్రి సీతక్క సోమవారం అసెంబ్లీలో మాట్లాడుతుండగా ఆయన భావోద్వేగానికి గురయ్యారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ సీతక్క మాట్లాడు తూ.. 'మీ సతీమణి చనిపోయినప్పు డూ మేము బాధపడ్డాం.. మీకు రాఖీ కడితే సోదరి అంటూ ఆప్యాయంగా సంబోధిస్తారు. లేని అమ్మను.. అన డం ఏంది..? అని ప్రశ్నించారు. ఈ సందర్భంలో స్పీకర్ భావోద్వేగానికి గురై కన్నీళ్లు పెట్టుకున్నారు. రాజకీయ వార్తలు చదవండి సభాపతితో పాటు వారి కుటుంబసభ్యులను అవమానించేలా మాట్లాడిన ఈ రోజు నాలుగు కోట్ల ప్రజలకు అవమానం అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. 'స్పీకర్‌కు జరిగిన అవమానం సభకు జరిగినట్టే. ఇలాంటి భాష వాడిన ఎమ్మెల్సీని డిస్మిస్ చేయాలి' అని కోరారు. ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పందించాలని మంత్రి శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు. బీఏసీ సమావేశం ముగిసిన అనంతరం మాట్లాడుతూ.. 'టీషర్టుపై నినాదాలు ఉంటే అసెంబ్లీకి అనుమతించకూడదని నిబంధన ఉంది. తాతామధు వ్యాఖ్యలను బీఆర్ఎస్ ఎందుకు ఖండించలేదు' అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి బాటలోనే కాం గ్రెస్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై చావు భాష మాట్లాడారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దళిత స్పీకర్‌ను అవమానించినందుకు కేసీఆర్ ఫామ్‌హౌస్‌ను ముట్టడించి చావు డప్పు కొట్టాలని పిలుపునిచ్చారు. బీర్ల ఐలయ్య వ్యాఖ్యలపై నెటిజన్లు మండిపడుతున్నారు. అసెంబ్లీలో సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి రాసిచ్చిన స్క్రిప్ట్‌ను ఎమ్మెల్యేలు చదివి వినిపించడం కనిపించింది. ఎమ్మెల్యేలు మాట్లాడుతున్న సందర్భంలో రేవంత్‌రెడ్డి కాగితాలపై రాసిచ్చిన అంశాలను బీర్ల ఐలయ్య పలువురు ఎమ్మెల్యేలకు అందజేశారు.

# మహిళా నేతలపై దుశ్శాసన పర్వం..

హైదరాబాద్, సెప్టెంబర్ 07: బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ పార్టీ దుశ్శాసన పర్వాన్ని తలపించేలా వ్యవహరించింది. ఎమ్మెల్యేలు సబితాఇంద్రారెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి పట్ల కిరాతకంగా వ్యవహరించారు. మహిళలు అనే విచక్షణ లేకుండా పోలీసులు చీర లాగి, మెడపై చేయి వేసి అవమానించారు. బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ పార్టీ దుశ్శాసన పర్వాన్ని తలపించేలా వ్యవహరించింది. ఎమ్మెల్యేలు సబితాఇంద్రారెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి పట్ల కిరాతకంగా వ్యవహరించారు. మహిళలు అనే విచక్షణ లేకుండా పోలీసులు చీర లాగి, మెడపై చేయి వేసి అవమానించారు. కాంగ్రెస్ అరాచక పాలనలో మహిళా ప్రజా ప్రతినిధులకు రక్షణ లేకుండా పోయింది. మహిళలను అవమానించిన ఏ ప్రభుత్వాలు మనుగడ సాగించలేదు. దుశ్శాసన పర్వాన్ని తలపించేవిధంగా వ్యవహరించిన కాంగ్రెస్ పార్టీకి నాడు కౌరవులకు పట్టిన గతే పడుతుంది. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగానికి విరుద్ధంగా రాష్ట్రంలో నియంత పాలన కొనసాగిస్తున్నది.

# ప్రజాస్వామ్య చరిత్రలో చీకటిరోజు : సునీతారెడ్డి




హైదరాబాద్, సెప్టెంబర్ 07: ప్రజాసమస్యలను ప్రస్తావించేందుకు అసెంబ్లీకి వెళ్తున్న తమపై పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రభు త్వం దాడి చేసిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో దుశ్శాసన పర్వం కొనసాగుతున్నదని ధ్వజమెత్తారు. శాంతియుతంగా నిరసన తెలుపుతు న్న తమపై పోలీసులు అనుచితంగా ప్రవర్తించారని మండిపడ్డారు. 'మహిళలనే సోయిలేకుండా ఇష్టారీతిన వ్యహరించారు. చీరను లాగి, గొంతుపై చేతులు వేసి నొక్కారు. ఈ దుర్మార్గం మాకే కాదు తెలంగాణ మహిళలందరికీ అవమానం. దేశ చరిత్రలో ఇలాంటి ఘటన ఎన్నడూ జరుగలేదు. ప్రజాస్వామ్యంలో నేడు చీకటిరోజు' అని ఆవేదన వ్యక్తంచేశారు. రేవంత్‌రెడ్డి.. ఇదేనా మీరు తెచ్చిన మార్పు?'అని నిలదీశారు. తన 27 ఏండ్ల రాజకీయ జీవితంలో ఏనాడూ ఇలాంటి పరిస్థితులను చూడలేదని కన్నీళ్ల పర్యంతమయ్యారు.

### సీఎం మాట్లాడే బూతులు ఉన్నయా?: కోవ లక్ష్మి

హైదరాబాద్, సెప్టెంబర్ 07: కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై నిరసన తెలిపేందుకు బీఆర్ఎస్ సభ్యులకు హక్కులేదా? అని ఎమ్మెల్యే కోవ లక్ష్మి ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వేసుకున్న టీషర్ట్‌లపై హామీలు అమలు చేయాలని మాత్రమే రాసి ఉన్నదని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి నిత్యం మాట్లాడే బూతు భాష ఆ షర్ట్‌పై లేదని దెప్పిపొడిచారు.

# నిలదీస్తనే నేతల నిర్బంధం

- అసెంబ్లీ సాక్షిగా బీఆర్ఎస్ లీడర్లపై సర్కార్ దమనకాండ
- గేటు బయట పోలీసులతో అడ్డగించి నేతలపై దాడుల పర్వం
- నల్ల షర్టులు ధరించారనే సాకుతో గేటు వద్ద నిలిపివేత
- ప్రతిఘటించి గాయాలపాలైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

హైదరాబాద్, సెప్టెంబర్ 07: రాష్ట్ర శాసనసభ సాక్షిగా సోమవారం ప్రతిపక్ష బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై రేవంత్ సర్కార్ కక్ష సాధింపు చర్యలకు దిగింది. అసెంబ్లీలో ఎక్కడ తమను నిలదీస్తారోననే భయంతో నిర్బంధానికి తెరలేపింది. పోలీసులను అడ్డుపెట్టుకొని అసెంబ్లీ గేటు ఎదుటే బీఆర్ఎస్ సభ్యులను అడ్డుకున్నది. నల్లషర్టులు ధరించి వచ్చారనే సాకుతో వారిని ఎక్కడికక్కడ ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేసింది. కీలక నేతలు వారించే ప్రయత్నం చేసినా పోలీసులు ఎక్కడా వెనక్కి తగ్గలేదు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య తోపులాట చోటు చేసుకున్నది. పైనుంచి ఆదేశాలు ఉన్నాయంటూ ఎమ్మెల్యేలని చూడకుండా అప్పటికే అక్కడ సిద్ధంగా ఉన్న ప్రత్యేక వాహనాల్లో ఎక్కించారు. ఈ క్రమంలో పలువురు సభ్యులు గాయాలపాలయ్యారు. వారిని దవాఖానకు తరలిస్తామని చెప్పినా వదల్లేదు.

# (మొదటిపేజీ తరువాయి)

## రేవంత్ డైవర్షన్ డ్రామా!

దారుణం. సాధారణంగా ప్రజాప్రతినిధుల పట్ల పోలీసులు మర్యాదగానే ఉంటారు. కానీ, సోమవారం వారి విపరీత చేష్టలను బట్టి చూస్తే.. మునుపెన్నడూ లేనిరీతిలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఈసారి పోలీసులకు 'దాడి' ఆదేశాలు ఇచ్చిందని, అందులో భాగంగానే వారు ఎమ్మెల్యేలపై రెచ్చిపోయారనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ప్రజల జీవితాలతో ముడిపడి ఉన్న ఒక పెద్ద అంశం తెరపైకి వచ్చి, ప్రభుత్వాన్ని అతలాకుతలం చేస్తున్నప్పుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజల దృష్టిని మరల్చే చర్యలకు దిగడం మొదటినుంచీ జరుగుతున్నదే. గతం లో రుణమాఫీపై రైతులు ఊరూరా రణగీతం ఆలపించినప్పుడు, వివిధ వర్గాల ప్రజలు ప్రభుత్వంపై ఆగ్రహంతో ఊగిపోయినప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి ఇతర అంశాలను తెరమీదికి తెచ్చారు. ఇప్పుడు రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులున్నా.. ఎగువ రాష్ట్రాల్లో కురిసిన వర్షాలతో గోదావరి, కృష్ణా జలాల్లో పుష్కలమైన నీరున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, కాళేశ్వరం ప్రాజెక్టు మోటర్లను ఆన్ చేసి నీళ్లు ఎత్తిపోయడం లేదని బీఆర్‌ఎస్ పార్టీ ఆధారాలు సహా రైతుల ముందు ఉంచింది.మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వమే దళారీగా మారి, తమ కోసం, తమ అనుయాయుల కోసం వేలాది ఎకరాల ప్రభుత్వ భూమిని 22-ఏ పేరుతో నిషేధిత జాబితాలో చేర్చడంపై రాష్ట్రంలో తీవ్ర వ్యతిరేకత నెలకొన్నది. తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని నిరుద్యోగులు, విద్యార్థులు, మహిళలు, రైతులు ఇలా అన్ని రంగాలు, అన్నివర్గాల ప్రజలు ప్రభుత్వంపై తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారు. ప్రజాగ్రహాన్ని ప్రతిఫలించేలా సభలో ప్రభుత్వ వైఖరిని ఎండగట్టేందుకు బీఆర్‌ఎస్ సన్నద్ధమైంది. ఈ నేపథ్యంలో తమ దగ్గర సమాధానాలు లేకపోవడంతో ప్రభుత్వం దిక్కుతోచని స్థితిలో పడిపోయిందని, అందుకే డైవర్షన్ డ్రామాను ఆశ్రయించిందని భావిస్తున్నారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బీఆర్‌ఎస్ చేపట్టిన నిరసనలు విజయవంతం అవుతున్నాయి. తమ పాలనపై తీవ్రమైన ప్రజావ్యతిరేకత ఉన్నదని కాంగ్రెస్ గుర్తించింది. సీఎం రేవంత్‌రెడ్డి తీసుకొంటున్న అనాలోచిత నిర్ణయాలతో మరింత చులకన అవుతున్నామని అధిష్ఠానం విశ్వసిస్తున్నది. కొండా సురేఖ బర్తరఫ్ వ్యవహారం అంతర్గతంగా తీవ్ర దుమారాన్నే రేపుతున్నదట. బిడ్డ చేసిన వ్యాఖ్యలకు తల్లిని తప్పించడం, అదీ ఒక బీసీ మహిళపై చర్యలు తీసుకోవడం ప్రభుత్వానికి డ్యామేజీగా మారింది.దీనికితోడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలోనూ తెలంగాణ కోసం బలమైన గొంతుకగా నినదించిన మాజీ మంత్రి చిన్నారెడ్డిని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి తప్పించడం తీవ్ర దుమారం రేపుతున్నది. కేసీఆర్‌కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పిలుపు ఇచ్చినా పెద్దగా స్పందన రాలేదు. ఈ వరుస పరిణామాల నుంచి తక్షణం బయటపడాలంటే విపక్షసభ్యులను సభకు రాకుండా నిరోధించడమే ఏకైక మార్గంగా కాంగ్రెస్ ప్రభుత్వం భావించి, పోలీసులను ఉసిగొలిపిందని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు.

## రేవంత్ ఆదేశాలతోనే పోలీసు జులుం

'బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు వేసుకున్న టీషర్ట్స్‌పై అభ్యంతరకరమైన పదాలు ఏం లేవు. మోదీ, అదానీ చిత్రాలతో కూడిన టీషర్ట్ వేసుకొని రాహుల్ పార్లమెంట్‌కు వెళ్లవచ్చు. కానీ ఇక్కడ ప్రతిపక్ష ఎమ్మెల్యేలు వేసుకోవద్దా? అక్కడో న్యా యం.. ఇక్కడో న్యాయమా? ఇది కాంగ్రెస్ ద్వంద్వ వైఖరికి నిదర్శనం కాదా?' అని ప్రశ్నలవర్షం కురిపించారు.గతంలో జీవో 97 రద్దు చేయాలని నిరసన తెలిపిన పాలిటెక్నిక్ విద్యార్థులను గొంతుపట్టుకొని పిసికారని, ఇప్పుడు ప్రజాసమస్యలపై ప్రశ్నించేందుకు వెళ్తున్న తమ గొంతు నొక్కుతున్నారని దుయ్యబట్టారు. సోమవారం అసెంబ్లీ వద్ద జరిగిన ఘటనలో కేటీఆర్ అడ్డుకోకుంటే తమను కిందపడేసి తొక్కేవారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఘటనను ఖండించాల్సిన మహిళా మంత్రి సీతక్క డ్రామాలాడుతున్నారని, తమపై విమర్శలు చేయడం శోచనీయమని అన్నారు. వెయ్యి రోజుల పాలనపై ప్రశ్నిస్తామని, హామీల అమలుపై నిలదీస్తామని భయపడే ప్రభుత్వం ప్రతిపక్ష సభ్యుల గొంతునొక్కిందని ధ్వజమెత్తారు. ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలని, నైతిక బాధ్యత వహిస్తూ హోంమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## వైద్యులపై దాడి చేస్తే వెంటనే అరెస్టు..

మంజూరు చేస్తూ బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్‌ను విచారిస్తామని కూడా సుప్రీంకోర్టు సూచించింది.

## మహిళలను దూషిస్తే సహించేది లేదు..

### డీఎంకేను ఉద్దేశించి సీఎం విజయ్ వార్నింగ్



చెన్నై, సెప్టెంబర్ 7: ప్రతిపక్ష డీఎంకేను ఉద్దేశించి తమిళనాడు సీఎం విజయ్ తీవ్ర హెచ్చరిక జారీచేశారు. వ్యక్తిగత దాడులు, ద్వంద్వార్థ మాటలు, మహిళలను లక్ష్యంగా చేసుకొని దూషించటం..వంటి వాటిపై తక్షణమే, రాజీలేని చట్టపరమైన పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. సీఎం విజయ్ సోమవారం అసెంబ్లీలో మాట్లాడారు. 'రాజకీయం అనే ముసుగులో మహిళలను, మన ప్రజలను వ్యక్తిగతంగా అవమానిస్తూ, దిగజారుడు భాషలో మాట్లాడేవారికి నా విన్నపం. దయచేసి అలా చేయకండి' అని అన్నారు. దివంగత సీఎం జయలలితకు ఆనాడు సభలో ఎదురైన అవమానాన్ని విజయ్ ప్రస్తావించారు.ఇలాంటివి పునరావృతం కాకూడదని నొక్కి చెబుతూ, శాసనసభలో విషపూరితమైన ప్రవర్తనను సమర్థించలేనని అన్నారు. ఒక అగ్రశ్రేణి నటికి సంబంధించి ఇటీవల తలెత్తిన రాజకీయ దుమారాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. ప్రజా జీవితంలో మహిళలపై జరుగుతున్న వ్యక్తిగత, అసభ్యకరమైన దాడులను సీఎం విజయ్ తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో కఠినమైన రాజకీయ విమర్శలు స్వాగతించదగినవే, మహిళలపై వ్యక్తిగత దాడులను మాత్రం సహించ బోనని ఆయన అన్నారు.

## గ్యాస్ రీఫిల్ గడువు 25 రోజులకు తగ్గింపు

### గ్రామీణ కస్టమర్లకు ఊరట



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 7: గ్రామీణ ఎల్‌పీజీ వినియోగదారులకు భారీ ఊరట లభించింది. దేశవ్యాప్తంగా ఏకరూపంలో గృహ వినియోగ ఎల్‌పీజీ సిలిండర్ రీఫిల్ బుకింగ్‌ల కోసం ఒకే విధమైన 25 రోజుల వ్యవధిని తక్షణమే అమలు చేయాలని కేంద్రం చమురు మార్కెటింగ్ కంపెనీలను(ఓఎంసీలు) ఆదేశించినట్టు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు, పర్యాటక శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి సోమవారం ప్రకటించారు.దీంతో గతంలో రీఫిల్ బుకింగ్‌ల మధ్య ఎక్కువ కాలం వేచి ఉండాల్సి వచ్చిన గ్రామీణ ప్రాంతాల ఎల్‌పీజీ వినియోగదారులు ఇకపై పట్టణ ప్రాంత వినియోగదారులతో సమానంగా 25 రోజుల తర్వాతే తమ తదుపరి సిలిండర్‌ను బుక్ చేసుకునే వెసులుబాటును పొందుతారు. దేశీయ ఎల్‌పీజీ సరఫరా పరిస్థితి మెరుగుపడటం, పెండింగ్‌లో ఉన్న రీఫిల్ బకాయిలు తగ్గడం వంటి కారణాలను పేర్కొం టూ కేంద్ర మంత్రి ఫేస్‌బుక్ పోస్ట్‌లో ఈ మార్పును ప్రకటించారు.పశ్చిమాసియా యుద్ధానికి సంబంధించిన సరఫరా ఒత్తిళ్ల నేపథ్యంలో ఆంక్షలు విధించిన తర్వాత ఈ సవరించిన బుకింగ్ విధానం అమల్లోకి వచ్చింది. వినియోగదారులు పట్టణ లేదా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారా అనేదానిపై ఆధారపడి ప్రభుత్వం గతంలో వేర్వేరు బుకింగ్ వ్యవధులను ప్రవేశపెట్టిందని సురేష్ గోపి తెలిపారు. పట్టణ ఎల్‌పీజీ వినియోగదారులు 25 రోజుల తర్వాత రీఫిల్ బుక్ చేసుకోగలిగితే గ్రామీణ వినియోగదారులకు నిరీక్షణ వ్యవధి 45 రోజులుగా ఉండేదని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ తాజా నిర్ణయం తక్షణమే దేశవ్యాప్తంగా అమల్లోకి వస్తుందని ఆయన తెలిపారు.

# క్షమాపణ చెప్పేదాకా వదలం..

- మహిళా ఎమ్మెల్యేలపై దాడికి సీఎం రేవంత్‌దే బాధ్యత: కేటీఆర్



హైదరాబాద్, సెప్టెంబర్ 07: మహిళా శాసన సభ్యులు, మాజీ మంత్రులు, సీనియర్ శాసన సభ్యులపై సోమవారం జరిగిన అక్రమ దాడి, దాష్టీకానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే ముమ్మాటికీ బాధ్యత వహించాలని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. మహిళా ఎమ్మెల్యేలు అని కూడా చూడకుండా వారి చీరలు లాగ డం, గొంతులు పట్టుకోవడం, జుట్టు లాగుతూ దాడి చేయడం అత్యంత దుర్మార్గమని ఆవేదన వ్యక్తంచేశారు. మహిళా శాసన సభ్యులపై పోలీసులు ఇంత దారుణంగా వ్యవహరించిన తీరు చూస్తే ఎవరికైనా కన్నీళ్లు వస్తాయని ఆవేదన వ్యక్తంచేశారు.ముఖ్యమంత్రి, ఆయన పోలీసు బలగం ఎంత దుర్మార్గంగా, ఎంత కిరాతకంగా వ్యవహరించిందో రాష్ట్రం, దేశమంతా చూసిందని తెలిపారు. ఈ దమనకాండకు ముఖ్యమంత్రి హోదాలో, హోంమంత్రి హోదాలో రేవంత్‌రెడ్డే బాధ్యత వహించాలని స్పష్టంచేశారు. తక్షణమే సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పేదాకా వదిలిపెట్టేది లేదని తేల్చి చెప్పారు. తెలంగాణభవన్‌లో సోమవారం శాసన మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు సబితాఇంద్రారెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి, పద్మారావుగౌడ్, ఎమ్మెల్యే విజయుడుతో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.ఓవైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ రాజకీయాల్లో పురుషాధిక్యతను దాటుకొని మహిళలు ముందుకు రావాలని మాట్లాడు తుంటే.. మరోవైపు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వమే మహిళా శాసన సభ్యులపై దాడులు చేయిస్తున్నదని విమర్శించారు. రాహుల్‌గాంధీ రాజకీయాల్లోకి రాకముందే తమ మహిళా శాసనసభ్యులు అనేక పదవులు అలంకరించి, వాటికి వన్నెతెచ్చి, రాజకీయాల్లో అజాతశత్రువులుగా నిలిచారని గుర్తుచేశారు. అలాంటి మహిళా నేతలపైనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డైరెక్షన్‌లో పోలీసులు దాష్టీకానికి పాల్పడ్డారని మండిడ్డారు. హోంమంత్రిగా పనిచేసిన సబితాఇంద్రారెడ్డి గొంతును ఒక మగ పోలీస్ పట్టుకోవడం రాష్ట్రమంతా చూసిందని చెప్పారు.గతంలో మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా, మహిళా శిశుసంక్షేమశాఖ మంత్రిగా పనిచేసిన సునీతాలక్ష్మారెడ్డితో కూడా దారుణంగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తంచేశారు. సమయానికి ఎమ్మెల్యే కోవా లక్ష్మి అక్కడ లేకుంటే మాజీ మంత్రి గ్రిల్స్ మీద పడిపోయే ప్రమాదం ఉండేదని ఆందోళన వ్యకం చేశారు. మహిళా సభ్యులు కన్నీరు పెట్టుకొనే పరిస్థితిని ఈ ప్రభుత్వం తీసుకొచ్చిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. అందుకు సంబంధించి ఫొటోలను మీడియాకు చూపించారు. మహిళా శాసనసభ్యులకు జరిగిన అవమానం, దాష్టీకాన్ని చూసిన తర్వాత ఎవ్వరైనా కన్నీళ్లు పెట్టుకుంటారని, ఈ దుశ్శాసన పర్వం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు రేవంత్‌రెడ్డి తనకు తెలిసిన అటెన్షన్ డైవర్షన్ రాజకీయాలను మొదలుపెట్టారని విమర్శించారు.

## 10నే 'చలో హైదరాబాద్'..

- సభ రద్దు చేస్తున్నారనే పుకార్లను ఉద్యోగులెవరూ నమ్మొద్దు
- సర్కార్ రాతపూర్వక హామీ ఇవ్వనందున ఉద్యమానికే సిద్ధం

మద్దతు ప్రకటించిన లచ్చిరెడ్డి జేఏసీ



హైదరాబాద్, సెప్టెంబర్ 07: ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం తలపెట్టిన 'చలో హైదరాబాద్' యథాతథంగా నిర్వహిస్తామని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ స్పష్టంచేసింది. లక్ష మంది ఉద్యోగులతో సమరానికి దిగుతామని ప్రకటించింది. చలో హైదరాబాద్ రద్దు, వాయిదా పుకార్లను జేఏసీ కొట్టిపారేసింది. సోషల్ మీడియాలో జరుగుతున్న పుకార్లను ఉద్యోగులు నమ్మవద్దని సూచించింది. తాము ఉద్యమం విషయంలో వెనక్కి తగ్గేదిలేదని, ఈ నెల 10న తలపెట్టిన 'ఉద్యోగుల హక్కుల సాధన సభ' జరిగి తీరుతుందని స్పష్టంచేశారు. సర్కార్‌తో చర్చల నేపథ్యంలో సోమవారం జేఏసీ నేతలు అత్యవసరంగా సమావేశమై ప్రస్తుత పరిస్థితులపై చర్చించారు. చర్చలు అసంపూర్తిగా ముగియడం, ప్రభుత్వం నుంచి రాతపూర్వక హామీ రాకపోవడంతో ఆందోళనను కొనసాగించాలని నిర్ణయించారు. పీఆర్సీ, డీఏలకు ఇంకా రెండేండ్లు ఆగాలన్న సీఎం వ్యాఖ్యలపై జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇప్పటికే రెండున్నరేండ్లు గడిచిపోయింది. ఇంకా రెం డేండ్లు ఆగితే ఇచ్చేదేముందని ప్రశ్నించారు.

**సభకు లచ్చిరెడ్డి జేఏసీ మద్దతు..**

ఉద్యోగుల హక్కుల సాధన సభకు తెలంగాణ ఎంప్లాయీస్ జేఏసీ(లచ్చిరెడ్డి) మద్దతు ప్రకటించింది. సోమవారం నాంపల్లిలోని టీఎన్జీవో భవన్‌లో జేఏసీ నేతలతో భేటీ అయిన లచ్చిరెడ్డి చలో హైదరాబాద్‌కు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ ఆహ్వానం మేరకు మద్దతిచ్చినట్టు జేఏసీ చైర్మన్ వీ లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ వోడ్నాల రాజశేఖర్ ప్రకటించారు.

## అసెంబ్లీలో మీడియాపై ఆంక్షలు



- అసెంబ్లీలో మీడియాపై ఆంక్షలు
- లాబీల్లోకి రాకుండా నిషేధం
- మంత్రుల చాంబర్ల వైపు వెళ్లకుండా తలుపులు
- జర్నలిస్టులు వస్తే తమకు అసౌకర్యమని స్పీకర్‌కు మంత్రుల మూకుమ్మడి ఫిర్యాదు

హైదరాబాద్, సెప్టెంబర్ 07: అసెంబ్లీ ప్రాంగణంలో ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన మీడియాపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అప్రకటిత నిర్బంధాన్ని విధించింది. చట్టసభల చరిత్రలోనే మునుపెన్నడూ లేని రీతిలో మీడియా ప్రతినిధుల కదలికలను ఒక మూలకు కట్టడి చేసింది. ప్రభుత్వం ఏరికోరి పెట్టుకున్న అసెంబ్లీ మీడియా కమిటీ సైతం ఈ నిర్ణయానికి వత్తాసు పలుకడం గమనార్హం. అసెంబ్లీ లాబీల్లోకి మీడియా ప్రవేశాన్ని పూర్తిగా నిషేధిస్తూ అధికారులు తీసుకున్న నిర్ణయం తీవ్ర దుమారం రేపుతున్నది.గతంలో మంత్రులు, శాసనసభ్యులతో ముచ్చటించేందుకు, పరిణామాలను విశ్లేషించేందుకు అందుబాటులో ఉన్న లాబీలను పాత్రికేయులకు దూరం చేశారు. అసెంబ్లీ సెక్రటరీ తిరుపతి మీడియా కోసం తాతాలికంగా ఏర్పాటుచేసిన లాంజ్‌లోకి స్వయంగా వచ్చి, ఇకపై మీడియాకు లాంజ్‌ల్లో అనుమతి లేదని ప్రకటించారు. అసెంబ్లీ లాబీల్లోకి జర్నలిస్టులు రావడం వల్ల తాము తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నామని, అధికారులతో స్వేచ్ఛగా ఇంటరాక్ట్ కాలేకపోతున్నామని మంత్రులంతా ఏకగ్రీవంగా స్పీకర్‌కు ఫిర్యాదు చేశారని ఆయన వెల్లడించారు. ఆ ఫిర్యాదుల నేపథ్యంలో స్పీకర్ ఇచ్చిన ఆదేశాల మేరకే జర్నలిస్టులను లాబీలు, లాంజ్‌ల్లోకి అనుమతించడం లేదని అసెంబ్లీ సెక్రటరీ స్పష్టంచేయడం గమనార్హం. ప్రతిపక్ష నేత లాంజ్‌కే మీడియా పరిమితం..మంత్రుల చాంబర్ల వైపు పాత్రికేయులు కన్నెత్తి చూడకుండా నిషేధం విధించిన అధికారులు, కేవలం ఎల్వోపీ (ప్రతిపక్ష నేత) వైపు ఉన్న లాంజ్‌కే మీడియాను పరిమితం చేశారు. అయితే, అకడ మీడియా ప్రతినిధులకు కనీస వసతులు కూడా కల్పించకపోవడం తీవ్ర నిరసనలకు దారితీసింది. దాహాన్ని తీర్చుకొనేందుకు గుకెడు మంచినీళ్లు లేకపోగా, కనీసం టాయిలెట్ల సౌకర్యం కూడా ఏర్పాటు చేయకపోవడంతో విధి నిర్వహణకు వచ్చిన జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకతకు ప్రతీకగా ఉండాల్సిన శాసనసభలో మీడియా గొంతు నొకేలా వ్యవహరించడంపై సర్వత్రా విమర్శలొస్తున్నాయి. ప్రభుత్వ లోపాలు, అసెంబ్లీ లోపల జరిగే అసలు వాస్తవాలు ప్రజలకు తెలియకుండా తొకిపెట్టేందుకే మంత్రు లు, అధికారులు కలిసి ఈ నిరంకుశ ఆంక్షలకు తెరలేపారనే ఆగ్రహం వ్యక్తమవుతున్నది. కాగా దీనిపై అసెంబ్లీ మీడియా కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డిని జర్నలిస్టులు కలిసి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కానీ, ఆయన విచిత్రంగా 'ఈమాత్రం కూడా లేకుండా చేసుకోవద్ద'ని మాట్లాడటంతో జర్నలిస్టులు విస్మయం వ్యక్తంచేశారు.

## చుట్టుముట్టిన ఫెడ్ భయాలు

### భారీ నష్టాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు



ముంబై, సెప్టెంబర్ 7: దేశీయ స్టాక్ మార్కెట్లు మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. ఐటీ, చమురు, గ్యాస్ రంగ షేర్లు తీవ్ర ఒత్తిడికి గురి కావడంతో చివరి అరగంటలో మదుపర్లు అమ్మకాలకు మొగ్గుచూపారు. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు భగ్గుమనడం, అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను పెంచే అవకాశాలుండటం సూచీలపై ప్రతికూల ప్రభావం చూపింది. నష్టాల్లో ప్రారంభమైన సూచీలు చివరి వరకు అదే ట్రెండ్‌ను కొనసాగించాయి. వీటికి తోడు అమెరికా-ఇరాన్ దేశాల మధ్య యుద్ధమేఘాలు కమ్ముకుంటుండటం సూచీల పతనానికి ఆజ్యంపోశాయి.ఇంట్రాడేలో 500 పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ 76 వేల పాయింట్ల కిందకు పడిపోయాయి. చివరకు మార్కెట్ ముగిసే సమయానికి గతవారం ముగింపుతో పోలిస్తే 382.62 పాయంట్లు నష్టపోయి 76,132.81 వద్ద స్థిరపడింది. 30 షేర్ల ఇండెక్స్ సూచీల్లో 23 షేర్లు నష్టపోగా, కేవలం ఏడు మాత్రమే లాభపడ్డాయి. మరో సూచీ ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 118.55 పాయింట్లు కోల్పోయి 23,779.15 వద్ద ముగిసింది. బ్లూచిప్ సంస్థల షేర్లు తీవ్ర ఒత్తిడికి గురికావడం వల్లనే సూచీలు పతనం బాటపట్టాయని దలాల్‌స్ట్రీట్ వర్గాలు వెల్లడించాయి. ప్రధానంగా అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను పెంచే అవకాశం ఉన్నట్టు వచ్చిన వార్తలు ఐటీ రంగ షేర్లపై ప్రతికూల ప్రభావం చూపాయి. ప్రధానంగా ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, టీసీఎస్ షేర్లు 4 శాతం వరకు పతనం చెందాయి.

## అక్రమ అరెస్టులపై నిరసనలు



హైదరాబాద్, సెప్టెంబర్ 07: కాంగ్రెస్ వెయ్యిరోజుల అసమర్థత పాలనపై సోమవారం అసెంబ్లీకి నల్ల టీషర్టులు ధరించి వెళ్తున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను అక్రమంగా అరెస్టు చేయడం, మహిళా ఎమ్మెల్యేలపై పోలీసులు అనుచితంగా ప్రవర్తించడంపై బీఆర్‌ఎస్ శ్రేణులు భగ్గుమన్నారు. రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలన నడుస్తున్నదని మండిపడ్డారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అని నిలదీశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు నల్ల చొక్కాలు ధరించి రహదారులు, కలెక్టరేట్ ఎదుట ధర్నాలు, నిరసనలతో హోరెత్తించారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.

## బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకోవద్దు..

### డీజీపీకి హైకోర్టు కీలక ఆదేశాలు



హైదరాబాద్, సెప్టెంబర్ 07: బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవద్దని రాష్ట్ర డీజీపీకి హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. అలాగే బీఆర్‌ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల అనుచితంగా ప్రవర్తించిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్ విచారించిన హైకోర్టు ఈ అంశంపై పూర్తి నివేదిక అందజేయాలని ఆదేశిస్తూ, కేసును రెండు వారాలకు వాయిదా వేసింది.కాగా, సోమవారం కాంగ్రెస్ 1000 రోజుల పాలన వైఫల్యాన్ని నిరసిస్తూ నల్ల టీషర్టులతో అసెంబ్లీకి వచ్చిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల మధ్య తోపులాట జరి గింది. మహాళా ఎమ్మెల్యేలు అని చూడా కూండా జుట్టు పట్టి, చీరలాగి అమానవీయంగా ప్రర్తించారు. పోలీసుల తీరును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్‌ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టాయి.

# రష్యా- ఉక్రెయిన్ యుద్ధానికి 3 రోజులు బ్రేక్..



పుతిన్ సంచలన నిర్ణయం వెనుక..!

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 07:** రష్యా- ఉక్రెయిన్ మధ్య నాలుగేళ్లకు పైగా యుద్ధం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఇరు దేశాలు పరస్పరం దాడులను కొనసాగిస్తున్నాయి. నిన్నమొన్నటి వరకూ ఉక్రెయిన్ పై రష్యా భీకర దాడులు చేసింది. అయితే తాజాగా ఉక్రెయిన్ పై 3 రోజుల పాటు దాడులను నిలిపివేస్తూ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. శాంతి చర్చల కోసం అమెరికా ప్రతినిధులు మాస్కో చేరుకున్న వేళ రష్యా- ఉక్రెయిన్ తాత్కాలికంగా దాడులను నిలిపివేసినట్లు తెలుస్తోంది. మరి మూడు రోజుల తర్వాత తిరిగి యుద్ధం ప్రారంభ మవుతుందా..? అనేది తెలియాల్సి ఉంది. ఇక ఇరు దేశాల మధ్య శాంతి చర్చల కోసం అమెరికా ప్రతినిధులైన స్టీవ్ వెట్ కాఫ్, జారెడ్ కుష్నర్ మాస్కోకు చేరుకున్నారు. " ఉక్రెయిన్ రాజధాని కీవ్ నగరంపై ఈ రోజు అర్ధరాత్రి నుంచి మూడు రోజుల పాటు ఎలాంటి దాడులు చేపట్టరాదని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆదేశాలు జారీ చేశారు" అని రష్యా అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ స్పష్టం చేసినట్లు రష్యాకు చెందిన టాస్ న్యూస్ ఏజెన్సీ పేర్కొంది. సెప్టెంబర్ 6 ఆదివారం రోజున ఇరు దేశాల మధ్య శాంతి చర్చలు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో రష్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది. ఇక సెప్టెంబర్ 4న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ మాట్లాడుతూ.. శాంతి చర్చల నేపథ్యంలో రష్యా దాడులు నిలిపివేయాలని కోరారు. తాము కూడా రష్యాపై దాడులను ఆపేస్తున్నట్లు తెలిపారు. ఇక రష్యా- ఉక్రెయిన్ మధ్య యుద్ధం మరికొద్ది రోజుల్లో ఐదేళ్లలోకి అడుగు పెట్టనుంది. గత ఆరు నెలలుగా అమెరికా.. ఇరాన్ తో యుద్ధం చేపట్టిన క్రమంలో ఆ దేశం రష్యా- ఉక్రెయిన్ యుద్ధంపై దృష్టి సారించడంలో విఫలం అయింది. ఈ ఏడాది జనవరిలో వెట్ కాఫ్, ట్రంప్ అల్లుడు జారెడ్ కుష్ నర్ రష్యాలో పర్యటించారు. ఆ దేశ అధ్యక్షుడు పుతిన్ తో క్రెమ్లిన్ లో సమావేశం అయ్యారు. మరి ఈసారి ఇరు దేశాల మధ్య శాంతిని నెలకొల్పడంలో అమెరికా ప్రయత్నాలు ఫలిస్తాయో.. లేదో చూడాలి. ఈ నేపథ్యంలో రాబోయే రెండు రోజుల్లో ఏం జరగబోతోందనేది ఆసక్తిగా మారింది. ఇక ఇటీవల ఉక్రెయిన్ పై రష్యా జరిపిన క్షిపణి దాడుల్లో 12 మంది మృతి చెందిన సంగతి తెలిసిందే. మృతుల్లో ఒకరు తెలంగాణ వ్యక్తి కూడా ఉండటం ఆందోళన కలిగించే అంశం.

# గ్రామాల్లో గ్యాస్ బుకింగ్స్ పై కేంద్రం ఊరట-

## గడువు తగ్గింపు..!



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 07:** గ్రామాల్లో ఎల్పీజీ గ్యాస్ బుకింగ్స్ పై కేంద్రం ఇవాళ ఊరట కల్పించే నిర్ణయం తీసుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటివరకూ ఎల్పీజీ రీఫిల్ బుకింగ్స్ కోసం అమల్లో ఉన్న 45 రోజుల గడువును తగ్గిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయాన్ని కేంద్ర పెట్రోలియం శాఖ సహాయమంత్రి సురేశ్ గోపీ వెల్లడించారు. ఈ నిర్ణయం తక్షణం అమల్లోకి వస్తుందని ఆయన తెలిపారు. హార్ముజ్ జలసంధిలో ఉద్రిక్తల నేపథ్యంలో గతంలో చేసిన మార్పుల్ని ఇప్పుడు సవరించారు. గతంలో ఇరాన్ యుద్ధం, హార్ముజ్ జలసంధి ద్వారా భారత్ కు ఎల్పీజీ సరఫరాపై తీవ్ర ప్రభావం పడిన నేపథ్యంలో గ్రామాల్లో గ్యాస్ సిలెండర్ల బుకింగ్ కోసం కేంద్రం 45 రోజుల గడువు పెట్టింది. అంటే ఒక సిలెండర్ బుక్ చేసుకున్న తర్వాత రెండో సిలెండర్ కావాలంటే మరో 45 రోజులు ఆగాల్సిందే. ఈ గడువును ఇప్పుడు 25 రోజులకు తగ్గిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే పట్టణ ప్రాంతాల్లో గ్యాస్ సిలెండర్ల బుకింగ్ కు 25 రోజుల గడువే ఉంది. ఇప్పుడు కేంద్రం నిర్ణయంతో గ్రామాల్లోనూ ఇదే గడువు వర్తిస్తుంది. అప్పట్లో ఇరాన్ వార్ కారణంగా గ్యాస్ బ్లాక్ మార్కెటింగ్ పెరిగిపోవడంతో కేంద్రం అక్రమాలకు తెరదించే లక్ష్యంతో ఇలా రీఫిల్ బుకింగ్స్ గడువు పెంచింది. ఇప్పుడు పరిస్థితులు అదుపులోకి రావడం, గ్యాస్ సరఫరా కూడా మెరుగుపడటంతో ఈ గడువును తగ్గించాలని కేంద్రం నిర్ణయం తీసుకుందని పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపీ ఇవాళ వెల్లడించారు. కేంద్రం నిర్ణయంతో పట్టణాలు, గ్రామాలు అన్న తేడా లేకుండా ఎల్పీజీ వినియోగదారులంతా 25 రోజులకే గ్యాస్ సిలెండర్లు బుక్ చేసుకునేందుకు అవకాశం ఏర్పడింది.

# వారం రోజుల పాటు సాగనున్న తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు




**హైదరాబాద్, సెప్టెంబర్ 07:** శాసనసభ, మండలి సమావేశాల నిర్వహణపై బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశం జరిగింది. ఈ మేరకు ఉభయ సభలను 12 వరకు నిర్వహించాలని బీఏసీలో ప్రాథమికంగా నిర్ణయించారు. సమావేశాల పొడిగింపుపై అవసరమైతే మరోసారి సమీక్ష జరపాలని నిర్ణయానికి వచ్చారు. ఫీజు రీయింబర్స్ మెంట్ పై చర్చకు బీఏసీ ఆమోదం తెలిపింది. అలాగే 22ఏ పై జ్యుడిషియల్ విచారణ చేయాలని ప్రతిపాదించింది. ఇవాళ ఉదయం 22ఏ నిషేధిత భూముల జాబితాపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని బీజేపీ నేతలు డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. అలాగే దీంతో పాటు మరో 22 కీలకమైన అంశాలపై చర్చ జరిపేందుకు కనీసం 15 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. మరోవైపు బీఏసీ సమావేశాన్ని బీఆర్ఎస్ బహిష్కరించింది. రాష్ట్రంలో ప్రజా సమస్యలు అనేకం ఉన్నాయని.. అసెంబ్లీని కనీసం 20 నుంచి 30 రోజుల పాటు నడపాలని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇక అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో పార్టీ ఎమ్మెల్సీలకు బీఆర్ఎస్ త్రీ లైన్ విప్ జారీ చేసినట్లు సమాచారం. మంగళవారం సమావేశాలకు తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేసింది. పార్టీ విధానాల ప్రకారం హౌజ్ లో నడుచుకోవాలని పేర్కొంది. ఇక ఇవాళ సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు.. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. అయితే స్పీకర్ పై అభ్యంతరకరమైన భాష వాడిన ఎమ్మెల్సీ తాతా మధు సభ్యత్వాన్ని రద్దు చేయాలి అని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీగా తాతా మధును బర్తరఫ్ చేయడంతోపాటు ఆ పార్టీ అధినేత కేసీఆర్ సైతం స్పీకర్ కు సభకు క్షమాపణ చెప్పాలన్నారు. ఇక బీఆర్ ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీలోకి వెళ్లకుండా అడ్డుకోవద్దని హైకోర్టు పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. అసెంబ్లీ నిబంధనలను ఎమ్మెల్యేలు ఉల్లంఘిస్తున్నట్లు స్పీకర్ భావిస్తే సభాపతిగా ఆయన తగిన చర్యలు తీసుకొంటున్నారని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు ఎమ్మెల్యేలపై దాడి చేసిన పోలీసుల్ని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది.

# నేడు.. తెలంగాణలో అన్ని ప్రైవేట్ డిగ్రీ, పీజీ కాలేజీలు బంద్



**హైదరాబాద్, సెప్టెంబర్ 07:** తెలంగాణలోని అన్ని ప్రైవేట్ డిగ్రీ, పీజీ కాలేజీలు నేడు బంద్ కానున్నాయి. చాలాకాలంగా పెండింగ్‌లో ఉంటూ వస్తోన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలనే డిమాండ్ తో నేడు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా కళాశాలలు, విద్యా సంస్థలు యాజమాన్యాలు ఈ బంద్‌కు పిలుపునిచ్చాయి. తెలంగాణ ప్రైవేట్ పీజీ అండ్ డిగ్రీ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఈ నిర్ణయం తీసుకుంది. దీర్ఘకాలంగా పేరుకుపోయిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయి నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 5వ తేదీ నుంచీ నిరసన కార్యక్రమాలను చేపడుతూ వస్తోన్నాయి. నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావడం, మానవహారాలు, రిలే నిరాహార దీక్షలను చేపట్టడం వంటి నిరసన కార్యక్రమాలను తలపెట్టాలని నిర్ణయించాయి. ఇందులో భాగంగా నేడు రాష్ట్రవ్యాప్తంగా పూర్తిస్థాయి బంద్ ను ప్రకటించాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపులను విడుదల చేయడంలో ప్రభుత్వం జాప్యం చేస్తోందనేది టీపీడీఎంఏ ప్రధాన ఆరోపణ. ప్రజా వాణిలో సైతం పాల్గొని తమ వినతులను ప్రభుత్వానికి అందజేశారు ఈ అసోసియేషన్ ప్రతినిధులు. ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టమైన స్పందన లేకపోతే.. 8న రాష్ట్రవ్యాప్తంగా బంద్ చేస్తామనీ ప్రకటించారు. దీనికి అనుగుణంగా నేడు కార్యాచరణలోకి దిగారు. రేపు అన్ని ప్రధాన నగరాలు, జిల్లా కేంద్రాల్లో విద్యార్థులతో కలిసి మానవ హారాలను నిర్మించనున్నారు. అప్పటికీ నిధుల విడుదలపై హామీ రాకపోతే రహదారుల దిగ్బంధనానికి వెనుకాడబోమని యాజమాన్యాలు హెచ్చరించాయి. అన్ని జిల్లా కేంద్రాల్లో నిరవధిక రిలే నిరాహార దీక్షలకు దిగుతామని టీపీడీఎంఏ అధ్యక్షుడు బీ సూర్యనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. ఫీజు బకాయిలు రాకపోవడంతో ప్రైవేటు కళాశాలలు తీవ్ర నష్టాల్లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాలేజీల నిర్వహణ, ఉద్యోగుల జీతాల చెల్లింపు కూడా కష్టతరంగా మారిందని,విద్యాసంస్థల ఉనికి ప్రమాదంలో పడిందని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల కాకపోవడం వల్ల ప్రైవేట్ ఉన్నత విద్యా సంస్థలు మూతపడే పరిస్థితికి చేరుకున్నాయని సూర్యనారాయణ రెడ్డి చెప్పారు. కాలేజీ భవనాల అద్దెలు, కరెంట్ బిల్లులు, ల్యాబ్ పరికరాల నిర్వహణ వంటి ప్రాథమిక వ్యయాలను కూడా చెల్లింలేక పోతున్నామని, వేతనాలు అందక వేలాది మంది అధ్యాపక కుటుంబాలు ఇబ్బందులను ఎదుర్కొంటో న్నాయని, ఇది నేరుగా విద్యా ప్రమాణాలపై ప్రభావం చూపుతోందని చెప్పారు.

# ఘోర రోడ్డు ప్రమాదం..

## 16 మంది మృతి, 70 మందికిపైగా సీరియస్

**హైదరాబాద్, సెప్టెంబర్ 07:** పాకిస్థాన్ లో జరిగిన రెండు ఘోర రోడ్డు ప్రమాదాల్లో 16 మంది మృతి చెందారు. 70 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. పంజాబ్, సింధ్ ప్రావిన్స్ లలో జరిగిన ఈ ప్రమాదాల్లో మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పంజాబ్ ప్రావిన్స్ లోని సర్దార్ గర్హ్ ప్రాంతంలో పెళ్లివారితో వెళ్తున్న ఓ ట్రాక్టర్ ను మితిమీరిన వేగంతో వస్తున్న ఓ ట్రెలర్ ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందగా మరో 50 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే స్థానికులు క్షతగాత్రులను సమీప ఆస్పత్రికి తరలించారు. వారిలో ఐదుగురు పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఇదే ఘటనను పంజాబ్ ఎమర్జెన్సీ సర్వీసెస్ రెస్క్యూ 1122 అధికార ప్రతినిధి మహమ్మద్ ఫరూఖ్ ధ్రువీకరించారు. గాయపడిన వారిని షేక్ జాయేద్ మెడికల్ కాలేజీ హాస్పిటల్ అలాగే రహీమ్ యార్ ఖాన్ లోని మియాన్ వాలీ ఖురేషియన్ హాస్పిటల్ కు తరలించినట్లు పేర్కొన్నారు. ఈ రోడ్డు ప్రమాదం రహీమ్ యార్ ఖాన్ జిల్లాలో జరిగిందని.. ఘటనా ప్రాంతం లాహోర్ కు 600 కిలోమీటర్ల దూరంలో ఉంటుందని వెల్లడించారు. ఈ ప్రమాదంపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టినట్లు వివరించారు. మరో రోడ్డు ప్రమాదం సింధ్ ప్రావిన్స్ లోని జాకోబాబాద్ జిల్లాలోని థాల్ సిటీలో జరిగింది.

లాహోర్ కు వెళ్తున్న ఓ బస్సు అధిక వేగం కారణంగా అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న ఓ చెట్టును బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో 9 మంది ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఇక బస్సులో ఉన్న మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని వెంటనే సమీప ఆస్పత్రికి తరలించారు. వారిలో నలుగురు పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు.

# యూకే జాబ్స్ పేరుతో మోసం..

## పోలీసుల అదుపులో ప్రముఖ యూట్యూబర్ నందన



లండన్ లో ఉద్యోగాలు, స్పాన్సర్ షిప్స్ ఇప్పిస్తానని చెప్పి భారీగా డబ్బులు వసూలు చేసినట్లు ప్రముఖ తెలుగు యూట్యూబర్ రమా నందనపై ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో యూట్యూబర్ నందనను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నందనపై లుక్ ఔట్ నోటీసులు ఉండటంతో శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు శంషాబాద్ విమానాశ్రయం పోలీసులు ఆమెను ఆంధ్రప్రదేశ్ లోని ఇబ్రహీంపట్నం పోలీసులకు అప్పగించారు. లండన్ లో ఉద్యోగాల పేరుతో భారీగా డబ్బులు వసూలు చేసినట్లు నందనపై ఆరోపణలు వచ్చాయి. ఈ మేరకు బాధితుల ఫిర్యాదుతో ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేపట్టారు. యూకే లో ఉద్యోగాలు, వీసాల పేరిట రూ.15 లక్షలు వసూలు చేసి మోసం చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. నందూస్ వరల్డ్ అనే యూట్యూబ్ ఛానెల్ తో తెలుగు రాష్ట్రాల్లో ఆమె గుర్తింపు పొందారు. ఆమె తన భర్త జాగర్లమూడి మధుకర్ ఇద్దరు పిల్లలతో కలిసి లండర్ ఉంటున్నారు. అక్కడి నుంచే ఆమె యూట్యూబ్ కంటెంట్ ను క్రియేట్ చేస్తూ ఉంటారు. అయితే వీరిపై ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో చీటింగ్ కేసు నమోదైంది. యూకేలో నివాసం ఉంటున్న మామిళ్లపల్లి శివక్రాంతి కుమార్ అనే వ్యక్తి వీరిపై ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నందన, మధుకర్ ఆయన తండ్రి మోహన్ రావ్ పై కేసు నమోదైంది. యూకే వీసా పొడిగింపు, ఉద్యోగం సహాయం, సర్టిఫికెట్ ఆఫ్ స్పాన్సర్ షిప్ ఇప్పిస్తామని మాయమాటలతో నమ్మించి మధుకర్, నందనలకు సంబంధం ఉన్నట్లు భావిస్తున్న డెస్టినీ కన్సల్టెన్సీ బ్యాంక్ ఖాతాలకు విడతల వారీగా రూ.15 లక్షలు బదిలీ చేసినట్లు బాధితుడు తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. అయితే డబ్బులు తీసుకున్నాక ఇచ్చిన డాక్యుమెంట్ ఫేక్ అని తేలడంతో బాధితుడు ఇదేంటని నిలదీయగా పలుమార్లు ఒత్తిడి తెచ్చిన తర్వాత కేవలం రూ. 2 లక్షలు మాత్రమే తిరిగి ఇచ్చి మిగతా రూ. 13 లక్షలు ఎగ్గొట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు.

# తెలంగాణాలో కోటి ఓట్లను తొలగించే కుట్ర

- **సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు!**



**హైదరాబాద్, సెప్టెంబర్ 07:** తెలంగాణలో సర్ ప్రక్రియలో భాగంగా వెరిఫికేషన్ కొనసాగుతుంది. నోటీసులు ఇచ్చిన వారిని విచారించి వారి ఓట్లను పరిశీలిస్తున్నారు. అయితే దీనిపై తాజాగా తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి సంచలనవ్యాఖ్యలు చేశారు. తెలంగాణా రాష్ట్రంలో జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల సవరణ ా×= ప్రక్రియపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఓటర్ల జాబితా సవరణ పేరుతో లక్షలాది మంది ఓటర్లను తొలగించే కుట్ర చేస్తోందని ఆయన ఆరోపించారుసీఎం రేవంత్ రెడ్డి, బీజేపీ ఇదివరకు మహారాష్ట్ర, బిహార్, పశ్చిమ బెంగాల్‌లో ఇలాంటి వ్యూహం అనుసరించి గెలుపు సాధించిందని, ఇప్పుడు తెలంగాణలోనూ అదే పద్ధతిని అనుసరిస్తోందని అన్నారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్న ఓట్లను, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ఓట్లను లక్ష్యంగా చేసుకుని తొలగిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల సంఘం విడుదల చేసిన డ్రాఫ్ట్ జాబితా ప్రకారం దాదాపు 73.39 లక్షల ఓటర్ల పేర్లు ాఎంవత్, ా్ష్రటఅ్వస, ణమ్ఘుస, ణబజూశ్రీఅఘ్వ (ూూణణ) వర్గాల కింద ఉన్నాయి. మరో విభాగంలో అసాధారణతలు, అన్‌మ్యాప్డ్ ఎంట్రీలుగా గుర్తించిన వారి సంఖ్య కలిపి దాదాపు 92 లక్షల మంది ఓటర్లు పరిశీలనలో ఉన్నారన్నారు. ఇది రాష్ట్ర మొత్తం ఓటర్లలో మూడో వంతు వరకు ఉందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న చిన్న తప్పులను సాకుగా చూపి పేద ప్రజల ఓట్లను తొలగిస్తున్నారని, బీఆర్ఎస్ కూడా బీజేపీకి అండగా నిలుస్తోందని ఆయన ఆరోపించారు. గతంలో ఈడీ, సీబీఐ వంటి సంస్థలను ఉపయోగించి ప్రత్యర్థులను ఇబ్బందిపెట్టిన బీజేపీ ఇప్పుడు ఓట్ల తొలగింపు వ్యూహానికి పాల్పడుతోందన్నారు. ఈ పరిస్థి తిని ఎదుర్కోవాలంటే ప్రతి బూత్ స్థాయిలో బూత్ లెవల్ ఏజెంట్లతో సమన్వయం చేసుకొని అర్హులైన ఓటర్లు తొలగించబడ కుండా చూడాలని సీఎం రేవంత్ పార్టీ కార్యకర్తలకు సూచించారు. తన కొడంగల్ నియోజక వర్గంలో 80 వేల ఓట్లు తొలగిస్తు న్నారని రేవంత్ ఆరోపించారు. గ్రామాల్లో, ప్రతి పోలింగ్ బూత్‌లో నాయకులు బాధ్యత తీసుకోవాలని, వలస వెళ్లిన వారి ఓట్లు కూడా రక్షించాలని కోరారు. ఓటు హక్కు రక్షణ అందరి బాధ్యత అని నొక్కి చెప్పిన సీఎం, బీజేపీ బ్యాక్‌డోర్ వ్యూహాలకు తావు ఇవ్వబో మని హెచ్చరించారు. కాంగ్రెస్ కార్యకర్తలు నిశ్శబ్దంగా ఉండరని, ఓటర్ల హక్కులను కాపాడేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

# లక్ష్యంతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి



## కేజీబీవీలకు 150 మంచాలు అందజేత

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ పౌరులుగా ఎదిగి, ఉన్నత స్థానాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సామాజిక బాధ్యతలో భాగంగా జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలకు అందజేసిన 150 మంచాలు, పరుపులను సోమవారం సిరిసిల్ల కేజీబీవీలో కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా కేజీబీవీలో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, భోజన నాణ్యత, మెనూ అమలు తదితర అంశాలపై కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని బాగా చదవాలని అన్నారు.విద్యాలయాల్లో వసతులు, భోజన నాణ్యతను పరిశీలించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల అభివృద్ధికి సేవలు అందిస్తున్న వారిని కలెక్టర్ అభినందించారు. విద్యార్థుల నేపథ్యం, పుట్టిన ప్రాంతం, ఆర్థిక పరిస్థితులు విద్యలో రాణించేందుకు అడ్డంకులు కావని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ప్రణాళికాబద్ధంగా చదివి అనుకున్న గమ్యాన్ని చేరుకోవాలని సూచించారు.

విద్యార్థులు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని, ప్లాస్టిక్ కవర్లు, సీసాల వినియోగాన్ని తగ్గించాలని, పెద్దలను గౌరవించాలని, మంచి విలువలు కలిగిన పౌరులుగా ఎదగాలని అన్నారు. భవిష్యత్తులో ఉద్యోగం లేదా స్వయం ఉపాధిలో స్థిరపడడంతో పాటు సమాజానికి తిరిగి సేవ చేయాలనే ఆలోచనను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, జీసీడీవో పద్మజ, లీడ్ బ్యాంక్ మేనేజర్ కే. రాజీవ్‌కుమార్, బ్యాంక్ చీఫ్ మేనేజర్ వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రజావాణి



## కలెక్టర్ గరిమ అగ్రవాల్

## ఐడీఓసీలో 190 దరఖాస్తులు.. మండలాల్లో 126 అర్జీలు

బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల:

ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని,ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఐడీఓసీ ప్రజావాణికి మొత్తం 190 దరఖాస్తులు అందగా.. వాటిని సంబంధిత శాఖల అధికారులకు పంపించి పరిష్కరించాలని ఆదేశించారు.సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 6 దరఖాస్తులు, వేములవాడ ఆర్డీవో కార్యాలయంలో 4 దరఖాస్తులు వచ్చాయి.

**మండలాల్లో 126 దరఖాస్తులు**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవో కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి నిర్వహించారు. ప్రజల నుంచి మొత్తం 126 దరఖాస్తులు స్వీకరించారు.

మండలాల వారీగా.. బోయినపల్లి 24, చందుర్తి 2, ఇల్లంతకుంట 9, గంభీరావుపేట 8, కోనరావుపేట 5, ముస్తాబాద్ 12, రుద్రంగి 0, తంగళ్లపల్లి 32, వీర్నపల్లి 9, వేములవాడ అర్బన్ 2, వేములవాడ రూరల్ 11, ఎల్లారెడ్డిపేట 12 దరఖాస్తులు అందాయి.

**ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి**

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంతోపాటు సిరిసిల్ల, వేములవాడ రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు, అన్ని ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. ప్రజలు తమ సమస్యలపై అర్జీలను సంబంధిత కార్యాలయాల్లో అందజేయాలని, దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారని తెలిపారు.ఐడీఓసీ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# దొంగ హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

**-ఇల్లంతకుంటలో బీఆర్ఎస్ భారీ ర్యాలీ**

**మాజీ ఎమ్మెల్యే రసమయి**

బలగం టీవీ, ఇల్లంతకుంట:




కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని మానకొండూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ అన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ ఇల్లంతకుంట మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా రసమయి మాట్లాడుతూ మిడ్ మానేరు నుంచి కుడికాలువ ద్వారా తోటపల్లి రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేసి వల్లంపట్ల, వంతడుపుల, గాలిపెల్లి, రంగంపేట, నర్సక్కపేట, జవహర్‌పేట తదితర గ్రామాల రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మిడ్ మానేరు నుంచి అనంతగిరి రిజర్వాయర్‌కు రెండు టీఎంసీల నీటిని పంపింగ్ చేసి, అక్కడి నుంచి ఇల్లంతకుంట, బెజ్జంకి మండలాల రైతులకు సాగునీరు అందించాలని అన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మిడ్ మానేరు–అన్నపూర్ణ ప్రాజెక్టును నిర్మించి వేలాది ఎకరాలకు సాగునీరు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నా ఎన్నికల హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, రైతులకు ఇచ్చిన హామీలు, వికలాంగుల పింఛన్ల పెంపు, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి–షాదీ ముబారక్ పథకాల్లో తులం బంగారం వంటి హామీలను ప్రభుత్వం విస్మరించిందన్నారు. కేసీఆర్ హయాంలో అమలైన సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తూ పేదలపై భారం మోపుతోందని అన్నారు .

ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించడంతో పాటు ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల పక్షాన బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని అన్నారు.

కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అసెంబ్లీకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అడ్డుకోవడంపై రాస్తారోకో



బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :

సిరిసిల్ల, అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ సిరిసిల్ల పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ సిరిసిల్ల పట్టణ శాఖ అధ్యక్షుడు జిందం చక్రపాణి ఆధ్వర్యంలో సోమవారం నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, పోలీసుల తీరును నిరసిస్తూ నాయకులు నినాదాలు చేశారు. ప్రతిపక్ష ప్రజాప్రతినిధులకు అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించకుండా ప్రతిపక్ష గొంతును అణచివేయడం సరికాదని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్, సీనియర్ నాయకుడు బోల్లి రామ్మోహన్, మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో క్రమశిక్షణా చర్యలు..

## ఏడుగురు నేతలకు షోకాజ్ నోటీసులు

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :

రాజన్న సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణా చర్యలు కలకలం రేపుతున్నాయి. పార్టీ నిర్ణయాలను బహిరంగంగా వ్యతిరేకించారనే ఆరోపణలపై జిల్లాకు చెందిన ఏడుగురు కాంగ్రెస్ నేతలకు టీపీసీసీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్ మల్లు రవి షోకాజ్ నోటీసులు జారీ చేశారు . జూలై 5న సిరిసిల్ల ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుల నియామకంపై పార్టీ నిర్ణయాన్ని బహిరంగంగా వ్యతిరేకించడంతో పాటు, టీపీసీసీ, డీసీసీ నాయకత్వంపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని నోటీసుల్లో పేర్కొన్నారు. ఆయా వ్యాఖ్యలను వాట్సాప్, సామాజిక మాధ్యమాల గ్రూపుల్లో ప్రచారం చేయడం ద్వారా పార్టీ ప్రతిష్ఠ, ప్రయోజనాలకు నష్టం కలిగించేలా వ్యవహరించారని పేర్కొన్నారు.ఈ నోటీసులు అందుకున్న వారిలో గంభీరావుపేట మండలానికి చెందిన లచ్చయ్య, ఒరుగంటి నరసింహులు, ఎలుక రాజు, సయ్యద్, గంధ్యాడపు శంకరయ్య, ప్రసాద్‌రావు, గంగి స్వామి ఉన్నారు.నోటీసులు అందుకున్న తేదీ నుంచి పది రోజుల్లోగా వ్యక్తిగతంగా లిఖితపూర్వక వివరణ ఇవ్వాలని కమిటీ ఆదేశించింది. ఇచ్చే వివరణ సంతృప్తికరంగా లేకపోతే పార్టీ రాజ్యాంగం, నిబంధనలు, క్రమశిక్షణా విధానాల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది



# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

**-గ్రీవెన్స్ డేలో 33 ఫిర్యాదుల స్వీకరణ..**

**- ఎస్పీ మహేష్ బి.గితే**

బలగం టీవీ,రాజన్న సిరిసిల్ల:

బాధితుల సమస్యలను సత్వరమే పరిష్కరించి వారికి న్యాయం చేయడమే లక్ష్యంగా ప్రతి సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి 33 ఫిర్యాదులను ఎస్పీ ఎస్పీ మహేష్ బి.గితే స్వీకరించారు. ఆయా ఫిర్యాదులపై సంబంధిత పోలీస్‌స్టేషన్ల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, బాధితుల సమస్యలను చట్టపరంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి.గితే మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయడంతో పాటు వారి సమస్యలను పరిష్కరించేందుకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోందన్నారు. పోలీస్‌స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. ఫిర్యాదులను స్వీకరించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఫిర్యాదుదారులకు పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలిగేలా అధికారులు పనిచేయాలని సూచించారు. గ్రీవెన్స్ డేలో స్వీకరించిన ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని తెలిపారు.

ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు గ్రీవెన్స్ డే మంచి అవకాశమని, అందిన ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



# ఉద్యోగుల ఛలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ..

**-సెప్టెంబర్ 10న మహాధర్నాకు తరలిరావాలి: జేఏసీ నేతల పిలుపు**

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :

ప్రభుత్వ ఉద్యోగ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాధర్నా, ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని జిల్లా ఐక్య కార్యాచరణ సమితి చైర్మన్ ఎలుసాని ప్రవీణ్‌కుమార్, కన్వీనర్ సయ్యద్ జబీ పిలుపునిచ్చారు.

సోమవారం స్థానిక ప్రభుత్వ కళాశాల మైదానంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొని,మహాధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బి.సాగర్ (టీజీవో), గాజుల సుదర్శన్, రియాజ్, రాజు (టీఎన్‌జీవో), రాజు (యూటీఎఫ్), మోతిలాల్ (హెడ్‌మాస్టర్ల సంఘం), సుధాకర్‌రెడ్డి, తిరుపతి (డీటీఎఫ్), శ్రీనివాస్‌రావు, కిషన్ (పీఆర్‌టీయూ), లక్ష్మణ్ (ఎస్టీయూ), కృష్ణప్రసాద్, నారాయణ (టీఆర్‌టీఎఫ్), లక్ష్మణ్, రాజ్‌కుమార్ (ఏఈఓఎస్), ప్రవీణ్ (పంచాయతీ కార్యదర్శుల సంఘం), బలరాం, నారాయణ (పెన్షనర్లు), రాంనాథ్‌రెడ్డి, అంజయ్య (టీపీటీఎఫ్), శేఖర్ (లెక్చరర్ల సంఘం) తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన భేష్..

**-బీఆర్ఎస్‌కు పని లేకే రోడ్డెక్కుతున్నారు..**

**-కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు పర్శ హన్మాండ్లు**

బలగం టీవీ,గంభీరావుపేట :

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోందని,బీఆర్ఎస్ నాయకులకు పని లేకే రోడ్లపైకి వచ్చి నిరసనలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పర్శ హన్మాండ్లు అన్నారు. సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు హమీద్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజ కార్యక్రమంలో పర్శ హన్మాండ్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ దశాబ్ద కాలం తర్వాత పేదల సొంతింటి కల నెరవేరుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో బీఆర్ఎస్ మద్దతుదారులు కూడా ఉన్నారని, ప్రభుత్వ పారదర్శకతకు ఇదే నిదర్శనమని పేర్కొన్నారు.

ఇళ్ల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి కూడా ఇవ్వవద్దని, ఎవరైనా డబ్బులు అడిగితే తమ దృష్టికి తీసుకురావాలని, అలాంటి వారిపై కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, కొత్త రేషన్ కార్డుల జారీ, రూ.10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. హామీ ఇవ్వని విధంగా సన్నబియ్యం పంపిణీ కూడా చేపడుతున్నామని అన్నారు. అర్హులైన వారికి కొత్త పింఛన్లు మంజూరు చేసే ప్రక్రియ ప్రారంభమైందని అన్నారు. ఒకవైపు సంక్షేమ పథకాలు, మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు వేషాల వెంకటి, నాంపల్లి, కాంగ్రెస్ నాయకులు గంధ్యాదపు శంకర్, నుస్రతుల్లా హుస్సేనీ, గౌరినేని ప్రసాద్‌రావు, రాజబోయిన లచ్చయ్య, ఎగదండి మహేష్, రాజబోయిన మల్లయ్య, భాస్కర్‌నాయక్, బాబు, బంటు ప్రసాద్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# ఆశా వర్కర్ల ముందస్తు అరెస్టు

## హక్కుల కోసం పోరాడుతున్న ఆశా వర్కర్లపై పోలీసుల ముందస్తు చర్యలు

బలగం టీవీ , ఎల్లారెడ్డిపేట

అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్న నేపథ్యంలో తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు అసెంబ్లీ ముట్టడికి వెళ్తారన్న ముందస్తు సమాచారంతో ఎల్లారెడ్డిపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆశా వర్కర్లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. దీంతో ఆయా ప్రాంతాల్లో కొంత ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ప్రజల ఆరోగ్య సేవల్లో కీలకంగా పనిచేస్తున్నప్పటికీ తమకు తగిన గుర్తింపు, గౌరవం, వేతనం లభించడం లేదని ఆశా వర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు. పనికి తగిన వేతనం చెల్లించాలని, తమ సేవలను ప్రభుత్వం గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

"మా సమస్యలను అసెంబ్లీలో ఎవరు ప్రస్తావించాలి?"

తమ సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లేందుకే అసెంబ్లీ ముట్టడికి ప్రయత్నిస్తున్నామని, అయితే పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం ద్వారా తమ గొంతును అణచివేయాలని చూస్తున్నారని ఆశా వర్కర్లు ఆవేదన వ్యక్తం చేశారు. "మా హక్కులను అడిగేందుకు అసెంబ్లీలో మా తరఫున మాట్లాడేవారు ఎవరున్నారు? మా సమస్యలను ప్రభుత్వం నేరుగా వినాలి" అని వారు పేర్కొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులు తదితరులకు ఆరోగ్య సేవలపై అవగాహన కల్పించడం నుంచి ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలు వరకు ఆశా వర్కర్లు కీలకంగా పనిచేస్తున్నారని వారు గుర్తుచేశారు. ఇంతటి బాధ్యతలు నిర్వహిస్తున్న తమకు మాత్రం పనికి తగ్గ పారితోషికం లేకపోవడం అన్యాయమని అన్నారు.

"అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు"

ముందస్తు అరెస్టులతో తమ ఉద్యమాన్ని అడ్డుకోవచ్చేమో కానీ తమ హక్కుల కోసం పోరాడాలనే సంకల్పాన్ని మాత్రం అడ్డుకోలేరని ఆశా వర్కర్లు స్పష్టం చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లపై సానుకూలంగా స్పందించే వరకు దశలవారీగా పోరాటాలను కొనసాగిస్తామని తెలిపారు.

ఆశా వర్కర్ల అరెస్టుల అంశంపై ప్రభుత్వం స్పందించి, వారి సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యానికి క్షేత్రస్థాయిలో సేవలందిస్తున్న ఆశా వర్కర్లకు న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యత అని వారు పేర్కొన్నారు. అరెస్టు అయిన వారిలో ఆశా వర్కర్లు పాటి శోభా, లావణ్య,దేవ లక్ష్మి, సంతోష, రజిత, జోత్స్న మనీషా, దేవ లక్ష్మి, రజిత, వాణి, దేవేంద్ర, తదితరులు ఉన్నారు,



# విద్యార్థుల్లో కొత్త ఉత్సాహం.. మానాల పాఠశాలలో యూనిఫాంల పంపిణీ..

బలగం టీవీ, రుద్రంగి :

రుద్రంగి మండలం మానాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి, ఉపాధ్యాయులు విద్యార్థులకు యూనిఫాంలను అందజేశారు. కొత్త యూనిఫాంలు అందుకోవడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల యూనిఫాం విద్యార్థుల్లో సమానత్వ భావనను పెంపొందించడంతో పాటు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పాఠశాల పట్ల బాధ్యతాయుతమైన భావనను పెంచేందుకు దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థులు శుభ్రంగా, క్రమశిక్షణతో పాఠశాలకు హాజరై చదువులో రాణించాలని సూచించారు. విద్యార్థుల సౌకర్యం, విద్యాభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

కొత్త దుస్తులు ధరించిన విద్యార్థులు ఉత్సాహంగా కనిపించడంతో పాఠశాల ఆవరణ సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మానస, గౌతమి, వాణి, ప్రియాంక, మంజులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



# బావుసాయిపేటలో బీఆర్ఎస్ నాయకుల నిరసన..

బలగం టీవీ, కోనరావుపేట:

వేములవాడ బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆదేశాల మేరకు సోమవారం కోనరావుపేట మండలం బావుసాయిపేటలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు నిరసన కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కాలం గడుస్తున్నప్పటికీ అనేక హామీలు అమలుకు నోచుకోలేదని, దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మద్యం తాగి వాహనాలు నడపరాదు: ఎస్సై ఎన్.రమేష్ గౌడ్

బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట:

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామ శివారులో ఆదివారం సాయంత్రం స్థానిక ఎస్సై ఎన్ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎన్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. మండల ప్రజలకు వాహనదారులకు పలు సూచనలు చేశారు. వాహన దారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కార్ మోటార్ వాహనం నడిపేవారు సీటు బెల్టు ధరించాలని అతివేగం ప్రమాదకరమని మద్యం తాగి వాహనం నడప కూడదని సూచించారు.మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలన్నింటినీ కలిగి ఉండాలని డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు..

## రైతులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ సర్పంచ్ ఎడబోయిన దిలీప్‌కుమార్

బలగం టీవీ, గంభీరావుపేట :



రైతులకు సకాలంలో యూరియా, ఎరువులు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ గంభీరావుపేట మండలం కొల్లమద్ది గ్రామంలోని ప్రధాన రహదారిపై గ్రామ సర్పంచ్ ఎడబోయిన దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, రైతులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా దిలీప్‌కుమార్ మాట్లాడుతూ వరి నాట్లు వేసి దాదాపు రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ పంటకు అవసరమైన యూరియా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. స్మార్ట్‌ఫోన్లు వినియోగించడం తెలియక, సాంకేతిక సమస్యలతో ఎరువుల కోసం రైతులు అవస్థలు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి రైతుల కష్టాలను అర్థం చేసుకుని సకాలంలో అవసరమైన ఎరువులను అందించాలని డిమాండ్ చేశారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎగువ మానేరు జలాశయంలోకి కాళేశ్వరం జలాలను తీసుకొచ్చి వానాకాలం, యాసంగి రెండు పంటలకు సాగునీరు అందించామని పేర్కొన్నారు. ప్రస్తుతం మానేరు జలాశయంలో నీరు ఉన్నప్పటికీ రైతులకు సాగునీరు అందించలేని పరిస్థితి నెలకొందని అన్నారు .రైతుల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నిరంతరం అండగా నిలుస్తుందని, రైతులకు సకాలంలో ఎరువులు, సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యువకులు, బీఆర్ఎస్ నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేటలో బీఆర్ఎస్ శ్రేణుల భారీ ధర్నా..



## పోలీసులు, బీఆర్ఎస్ నాయకుల తోపులాట..పలువురు అరెస్ట్

బలగం టీవీ,ఎల్లారెడ్డిపేట:

అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి హరీశ్‌రావులను పోలీసులు అడ్డుకుని దాడి చేశారంటూ బీఆర్ఎస్ శ్రేణులు చేపట్టిన నిరసనతో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సోమవారం ఉద్రిక్తత నెలకొంది.

కేటీఆర్, హరీశ్‌రావులపై పోలీసుల చర్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రోడ్డుపైకి చేరుకుని భారీ ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం బీఆర్ఎస్ శ్రేణులు ర్యాలీగా ఎంపీడీవో కార్యాలయానికి తరలివెళ్లి అధికారులకు వినతిపత్రం సమర్పించేందుకు ప్రయత్నించారు. వారిని అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించడంతో ఇరువర్గాల మధ్య నెట్టివేత, తోపులాట చోటుచేసుకుంది. దీంతో కొద్దిసేపు పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.పరిస్థితి అదుపు తప్పకుండా పోలీసులు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. కేడీసీసీ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, తిమ్మాపూర్ సర్పంచ్ అందె సుభాష్ తదితర ముఖ్య నాయకులను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నాయకుల అరెస్టుల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి, తిమ్మాపూర్ సర్పంచ్ అందె సుభాష్, మాజీ జడ్పీటీసీ చీటీ లక్ష్మణరావు, మహిళా అధ్యక్షురాలు అప్సర ఉన్నిసా, ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎలగందుల నరసింహులు, గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు ఎడ్ల సందీప్, నాయకులు పిల్లి కిషన్, పందిర్ల పరుశురాములు, నమలకొండ శ్రీనివాస్, ఇల్లందుల శ్రీనివాస్‌రెడ్డి, జబ్బర్, గుండాడి వెంకటరెడ్డి, దూస శ్రీనివాస్, హసన్‌బాయ్, పద్మారెడ్డి, తడకల దేవరాజు, ప్రమోద్, అనిల్, లెగల సతీష్, మధు, జంగిడి సత్తయ్య, సన్నీ, బంటి, జుబేర్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేటీఆర్, హరీశ్‌రావు అరెస్టుపై గంభీరావుపేటలో బీఆర్ఎస్ ధర్నా

## పోలీసుల తీరును నిరసిస్తూ రోడ్డుపై బైఠాయింపు..

బలగం టీవీ,గంభీరావుపేట:

అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు, మాజీ మంత్రి హరీశ్‌రావులను పోలీసులు అడ్డుకుని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ గంభీరావుపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు రోడ్డుపై బైఠాయించి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రతిపక్ష నాయకులను అసెంబ్లీకి వెళ్లకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆరోపించారు. ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించకుండా ప్రతిపక్ష గొంతును అణచివేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.భవిష్యత్తులో ప్రజా సమస్యలపై మరింత ఉధృతంగా పోరాటాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు. ఇక్కడ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్, గంభరావుపేట ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ లు సుతారి బాలవ్వ , చంద్రారెడ్డి,

బి ఆర్ ఎస్ నాయకులు వంగ సురేందర్ రెడ్డి,గంధ్యాడపు రాజు, నాగరాజుగౌడ్, ఎగదండి స్వామి, వెంకట్ యాదవ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ ఉద్యమాన్ని తలపించేలా మరో ఉద్యమం ప్రారంభమవుతుందా?



## రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ప్రతిపక్షాల పోరుబాట.. అరెస్టులతో అట్టుడుకుతున్న తెలంగాణ

బలగం టీవీ,ఎల్లారెడ్డిపేట

తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ఉద్యమ వాతావరణం కనిపిస్తోంది. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు, ప్రజా సమస్యలపై కొనసాగుతున్న ఆందోళనలు, అసెంబ్లీ వేదికగా చోటుచేసుకుంటున్న ఉద్రిక్తతలు, పోలీసుల అరెస్టులు రాష్ట్ర రాజకీయాలను వేడెక్కిస్తున్నాయి. దీంతో తెలంగాణ ఉద్యమాన్ని తలపించేలా మరో పెద్ద ప్రజా ఉద్యమానికి బీజం పడుతోందా? అనే చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది.

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం గతంలో సాగిన ఉద్యమం ఒక రాజకీయ పార్టీ కార్యక్రమంగా ప్రారంభమై, క్రమంగా ప్రజా ఉద్యమంగా రూపాంతరం చెందిన చరిత్ర తెలంగాణకు ఉంది. ఇప్పుడు కూడా ప్రజా సమస్యలను కేంద్రంగా చేసుకుని ప్రతిపక్షాలు చేస్తున్న ఆందోళనలు రానున్న రోజుల్లో ఏ రూపం దాల్చుతాయన్నది ఆసక్తికరంగా మారింది. మొదటిసారిగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చ నియాంశమైంది.

**ప్రభుత్వంపై పెరుగుతున్న రాజకీయ ఒత్తిడి**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలు, రైతులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, సంక్షేమ పథకాలు, ఇతర ప్రజా సమస్యలపై ప్రతిపక్షాల నుంచి విమర్శలను ఎదుర్కొంటోంది.

ప్రభుత్వం తన పాలనను సమర్థించుకుంటుండగా.. ప్రతిపక్షాలు మాత్రం ప్రజా సమస్యలను ముందుకు తెచ్చి ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాయి. దీంతో అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మధ్య రాజకీయ పోరు రోజురోజుకూ తీవ్రతరం అవుతోంది. రోజు రకమైన నిరసనతో బిఆర్ఎస్ ప్రజల్లోకి బలంగా వెళ్తుంది.

**వారం రోజుల పాటు బీఆర్ఎస్ నిరసనల పిలుపు**

ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే లక్ష్యంతో బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా వారం రోజుల పాటు నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. దీంతో ఇప్పటికే రాజకీయంగా వేడెక్కిన తెలంగాణలో ఆందోళనల వాతావరణం మరింత తీవ్రం కానుంది.

గ్రామస్థాయి నుంచి జిల్లా కేంద్రాల వరకు.. అక్కడి నుంచి రాష్ట్ర రాజధాని వరకు నిరసనలను విస్తరించేలా బీఆర్ఎస్ కార్యాచరణ రూపొందించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.

ఈ నిరసనల ప్రధాన లక్ష్యం కేవలం ప్రభుత్వాన్ని విమర్శించడం మాత్రమే కాకుండా.. ప్రజా సమస్యలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వంపై రాజకీయ ఒత్తిడి పెంచడమేనని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు.

**అసెంబ్లీ వద్ద ఉద్రిక్తత.. అరెస్టులతో మరింత వేడి**

ప్రజా సమస్యలను అసెంబ్లీ వేదికగా ప్రస్తావించేందుకు ప్రయత్నించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను పోలీసులు అదుపులోకి తీసుకోవడం రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీసింది. పోలీసుల తోపులాటలు కేటీఆర్ పలువురు ఎమ్మెల్యేలకు గాయాలు కావడంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది.

ప్రతిపక్ష ప్రజాప్రతినిధులను అరెస్టు చేయడం ద్వారా వారి గొంతును అణచివేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తుండగా.. శాంతిభద్రతలు, సభా కార్యక్రమాలకు ఆటంకం కలగకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని అధికార పక్షం వాదించే అవకాశం ఉంది.

అయితే అరెస్టులే ఇప్పుడు బీఆర్ఎస్ రాజకీయ ప్రచారానికి మరో ఆయుధంగా మారుతున్నాయి.

**"కేసులు.. అరెస్టులు మాకు కొత్త కాదు" అంటున్న బీఆర్ఎస్**

తెలంగాణ ఉద్యమ కాలంలో ఎదుర్కొన్న కేసులు, అరెస్టులు, నిర్బంధాలను గుర్తుచేస్తూ బీఆర్ఎస్ నేతలు తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని పిలుపునిస్తున్నారు.

"కేసులు పెట్టినా.. అరెస్టులు చేసినా.. ప్రజా సమస్యలపై పోరాటం ఆపేది లేదు" అనే ధోరణిని బీఆర్ఎస్ ప్రదర్శిస్తోంది.

ఇదే అంశం పార్టీ శ్రేణుల్లో పోరాట స్ఫూర్తిని పెంచడంతో పాటు, ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్య రాజకీయంగా బీఆర్ఎస్‌కు ప్రచార అంశంగా మారే పరిస్థితి కనిపిస్తోంది. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి కి పిండ ప్రదానం చేసిన 16 మంది బిఆర్ఎస్ నాయకులు పై కేసులు నమోదు అయ్యాయి. ఎల్లారెడ్డిపేట పోలీసులు మండల అధ్యక్షుడు వరుస కృష్ణ హరి, దుమాల సర్పంచ్ సోమారపు శరవిందు, సీనియర్ నాయకులు పందిర్ల పరుశురాం గౌడ్, ఇల్లందుల శ్రీనివాస్ రెడ్డిలను అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. తమకు కేసులు కొత్తేమీ కాదని తెలంగాణ ఉద్యమంలో కూడా ఆంధ్ర వలస పాలకులు ఎన్నో కేసులను పెట్టారని అన్నారు.

**అరెస్టులు ఉద్యమాన్ని ఆపుతాయా.. మరింత పెంచుతాయా?**

రాజకీయ ఉద్యమాల్లో అరెస్టులు ఒక కీలక మలుపుగా మారే అవకాశం ఉంటుంది. నాయకులను అదుపులోకి తీసుకోవడం వల్ల ఆందోళన తగ్గుతుందా? లేక వారి అరెస్టులు కార్యకర్తల్లో మరింత ఆగ్రహాన్ని పెంచుతాయా? అన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది.

ఒకవేళ అరెస్టులు వరుసగా కొనసాగితే.. అవి కేవలం నాయకుల అరెస్టులుగా కాకుండా "ప్రజాస్వామ్య హక్కులపై దాడి" అనే రాజకీయ ప్రచారంగా మారే అవకాశం ఉంది.

అదే సమయంలో ప్రభుత్వం కూడా శాంతిభద్రతల పరిరక్షణ పేరుతో కఠిన చర్యలు తీసుకుంటే.. అధికార, ప్రతిపక్షాల మధ్య పోరు మరింత తీవ్రరూపం దాల్చే అవకాశముంది.

**తెలంగాణ ఉద్యమం మాదిరిగా ప్రజలు కదులుతారా?**

ఇక్కడే అసలు ప్రశ్న మొదలవుతోంది.

తెలంగాణ ఉద్యమం వెనుక ప్రాంతీయ భావోద్వేగం, ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష, దీర్ఘకాలిక ప్రజా అసంతృప్తి వంటి అనేక అంశాలు పనిచేశాయి. ప్రస్తుతం జరుగుతున్న ఆందోళనలు మాత్రం ప్రధానంగా పాలన, హామీలు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ విధానాల చుట్టూ తిరుగుతున్నాయి.

అందువల్ల ప్రస్తుత పరిస్థితిని నేరుగా తెలంగాణ ఉద్యమంతో పోల్చడం కంటే.. ప్రస్తుత నిరసనలకు ప్రజల నుంచి ఎంత స్థాయిలో మద్దతు లభిస్తుంది? అనేదే అసలు కీలక అంశం.

ప్రతిపక్షాల పిలుపుకు ప్రజలు పెద్దఎత్తున స్పందిస్తే.. అది సాధారణ రాజకీయ నిరసనల నుంచి విస్తృత ప్రజా ఉద్యమంగా మారే అవకాశం ఉంటుంది.

**గ్రామాల్లో మొదలై.. రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తుందా?**

ఏ ఉద్యమమైనా బలపడాలంటే ప్రజల భాగస్వామ్యం కీలకం. బీఆర్ఎస్ ప్రస్తుతం గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు నిరసనలను విస్తరించాలని ప్రయత్నిస్తోంది.

రైతులు, యువత, ఉద్యోగులు, మహిళలు, వివిధ వర్గాల ప్రజల సమస్యలను ఒకే వేదికపైకి తీసుకురాగలిగితే.. ఆందోళనలకు రాజకీయ బలం పెరిగే అవకాశం ఉంది.

అయితే కేవలం పార్టీ కార్యకర్తలతో నిర్వహించే నిరసనలు ఎంతవరకు ప్రజా ఉద్యమంగా మారతాయన్నది మరో ప్రశ్న.

**కాంగ్రెస్‌కు రాజకీయ పరీక్ష**

బీఆర్ఎస్ నిరసనలు కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ఒక రాజకీయ పరీక్షగా మారుతున్నాయి.

ప్రతిపక్షం చేసే ప్రతి ఆందోళనకు ప్రభుత్వం ఎలా స్పందిస్తుంది? అరెస్టుల విషయంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటుంది? ప్రజా సమస్యలను ఎలా పరిష్కరిస్తుంది? ప్రతిపక్ష విమర్శలకు ఎలాంటి సమాధానం ఇస్తుంది? అన్నదానిపైనే రాజకీయ పరిణామాల దిశ ఆధారపడి ఉంటుంది.

ప్రభుత్వం సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించేందుకు ముందుకు వస్తే ఉద్రిక్తత తగ్గే అవకాశం ఉంది. అదే సమయంలో ప్రతిపక్షం కూడా ప్రతి అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి నిరసనలను విస్తరించే ప్రయత్నం చేస్తే రాజకీయ పోరు మరింత ముదిరే అవకాశం ఉంది.

**బీఆర్ఎస్‌కు ఇది కేవలం నిరసన కాదు.. రాజకీయ పునరాగమనానికి వేదికా?**

అధికారాన్ని కోల్పోయిన తర్వాత బీఆర్ఎస్‌కు ప్రజల్లో తన రాజకీయ బలాన్ని తిరిగి నిరూపించుకోవడం కూడా కీలకంగా మారింది. అందుకే ప్రస్తుత నిరసనలు పార్టీకి ఒక రాజకీయ పునరుజ్జీవన అవకాశంగా కూడా మారవచ్చు. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేస్తూ.. కార్యకర్తలను క్షేత్రస్థాయిలో చైతన్యపరిచి.. ప్రభుత్వంపై రాజకీయ ఒత్తిడి పెంచగలిగితే బీఆర్ఎస్ తన రాజకీయ స్థితిని బలోపేతం చేసుకునే అవకాశం ఉంటుంది.

**రాబోయే వారం.. తెలంగాణ రాజకీయాలకు కీలకం**

ఒకవైపు ప్రభుత్వ పాలనను సమర్థించుకుంటున్న కాంగ్రెస్.. మరోవైపు ప్రజా సమస్యలపై పోరాటాన్ని తీవ్రతరం చేస్తున్న బీఆర్ఎస్.. మధ్యలో ప్రజలు.

రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు ఏ స్థాయికి వెళ్తాయి? పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు? అరెస్టులు పెరుగుతాయా? ప్రజలు రోడ్లపైకి వస్తారా? బీఆర్ఎస్ పిలుపుకు ప్రజల నుంచి ఎంత స్పందన వస్తుంది? ప్రభుత్వం చర్చలకు ముందుకు వస్తుందా?

ఈ ప్రశ్నలకు సమాధానం రాబోయే రోజుల్లోనే తేలనుంది.

ఉద్యమాల చరిత్ర ఉన్న తెలంగాణలో మరోసారి ఆందోళనల సెగలు రాజుకుంటున్నాయి.

ఇది కేవలం బీఆర్ఎస్ రాజకీయ పోరాటమా?

లేక ప్రజా సమస్యల నుంచి పుట్టుకొచ్చే మరో పెద్ద ఉద్యమానికి నాందియా?

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు అందరి చూపు రాబోయే రోజులపైనే ఉంది.

**- ఎల్లారెడ్డిపేట రిపోర్టర్ కులేరి కిషోర్ కుమార్**

# చరిత్ర సృష్టించిన ఇషాన్ కిషన్

**39 ఏళ్ల రికార్డు బద్దలు!**
**దులీప్ ట్రోఫీ ఫైనల్లో ఈస్ట్ జోన్ భారీ స్కోరు:**
**విఫలమైన సిరాజ్**

బలగం టీవీ, హైదరాబాద్

దులీప్ ట్రోఫీ ఫైనల్ పోరులో ఈస్ట్ జోన్ జట్టు మ్యాచ్‌పై పూర్తి ఆధిపత్యం సాధించింది. తొలి రోజే సెంచరీ సాధించిన కెప్టెన్ ఇషాన్ కిషన్ (334 బంతుల్లో 30 ఫోర్లు, 7 సిక్సులతో 270) ద్విశతకంతో విరుచుకుపడటంతో పాటు కుమార కుశాగ్ర (132 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్సులతో 101) సెంచరీతో చెలరేగడంతో తొలి ఇన్నింగ్స్‌లో ఈస్ట్ జోన్ 708 పరుగుల కొండంత స్కోరు నమోదు చేసింది. 39 ఏళ్ల దులీప్ ట్రోఫీ ఫైనల్స్ చరిత్రలోనే ఇది రెండో అత్యధిక స్కోరుగా నిలిచింది. 1987లో వెస్ట్ జోన్‌పై నార్త్ జోన్ సాధించిన 868 పరుగుల రికార్డు తర్వాత అత్యధిక స్కోరు సాధించిన జట్టుగా ఈస్ట్ జోన్ చరిత్ర సృష్టించింది.

కుశాగ్ర సెంచరీ.. ఇషాన్ ద్విశతక విన్యాసం:

385/4 ఓవర్‌నైట్ స్కోర్‌తో రెండో రోజు, సోమవారం ఆట కొనసాగించిన ఈస్ట్ జోన్ పసలేని సౌత్ జోన్ బౌలింగ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొంది. ఓవర్‌నైట్ బ్యాటర్ కుమార కుశాగ్ర నిలకడగా ఆడి సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఇషాన్, కుశాగ్ర జోడీ ఐదో వికెట్‌కు రికార్డు స్థాయిలో 230 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పిన అనంతరం కుశాగ్ర.. విజయ్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. లంచ్ సమయానికి ఈస్ట్ జోన్ 491/5 వికెట్ల బలమైన స్థితికి చేరింది.

రెండో సెషన్‌లో ఇషాన్ కిషన్ విజృంభించి ఆడాడు. సౌత్ జోన్ కెప్టెన్ తిలక్ వర్మ పార్ట్ టైమ్ బౌలర్ల చేత బౌలింగ్ చేయించినా ఫలితం లేకపోయింది. దేవదత్ పడిక్కల్ బౌలింగ్‌లో బౌండరీ బాది 270 బంతుల్లో ఇషాన్ డబుల్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అనంతరం



సిక్సర్లతో విరుచుకుపడి కేవలం 30 బంతుల వ్యవధిలోనే 250 పరుగుల మైలురాయిని అధిగమించాడు. అనుకూల్ రాయ్ (45)తో కలిసి ఆరో వికెట్‌కు 140 పరుగులు జోడించిన తర్వాత ఇషాన్ కండరాలు పట్టేయడంతో రిటైర్డ్ హర్ట్‌గా మైదానాన్ని వీడాడు.

లోయర్ ఆర్డర్ రాణింపు.. 700 దాటిన స్కోరు:

ఇషాన్ తాత్కాలికంగా వెళ్లినప్పటికీ లోయర్ ఆర్డర్‌లో ఖురేషి (40), మహమ్మద్ షమీ (28)లు సౌత్ జోన్ బౌలర్ల సహనాన్ని పరీక్షించారు. వికెట్లు పడుతున్న సమయంలో మళ్లీ క్రీజులోకి వచ్చిన ఇషాన్ కిషన్ మరింత దూకుడుగా ఆడి జట్టు స్కోరును 700 దాటించాడు. ఆఖర్లో ముఖేష్ కుమార్ (0)తో పాటు ఇషాన్ నిష్క్రమించడంతో ఈస్ట్ జోన్ భారీ ఇన్నింగ్స్ ముగిసింది.

తేలిపోయిన సిరాజ్.. త్రిపురణ విజయ్‌కు 4 వికెట్లు:

సౌత్ జోన్ స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్ ఈ మ్యాచ్‌లో తీవ్రంగా నిరాశపరిచాడు. 25 ఓవర్లు బౌలింగ్ చేసి ఒక్క వికెట్ కూడా తీయకపోగా, 5.60 ఎకానమీతో 140 పరుగులు సమర్పించుకున్నాడు. సౌత్ జోన్ బౌలర్లలో త్రిపురణ విజయ్ (4/180) నాలుగు వికెట్లతో మెరవగా, సీవీ మిలింద్, శ్రేయస్ గోపాల్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. షేక్ రషీద్‌కు ఒక వికెట్ దక్కింది



# వరల్ ఆరరీ పారా సిరీస్: ఫైనల్లో శీతల్ దేవి!

**కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో సరికొత్త ప్రపంచ రికార్డు నమోదు చేసిన శీతల్ - రాకేష్ జోడీ**

బలగం టీవీ, హైదరాబాద్

స్వదేశంలో జరుగుతున్న ప్రతిష్టాత్మక 'వరల్డ్ ఆర్చరీ పారా సిరీస్ (స్టేజ్ 3)' టోర్నీలో భారత ఆర్చర్లు సత్తా చాటుతున్నారు. జమ్మూ కాశ్మీర్‌కు చెందిన వికలాంగ యువ ఆర్చర్, భారత యువ సంచలనం శీతల్ దేవి తన అద్భుత ప్రదర్శనతో మహిళల కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఆమెతో పాటు మరో ముగ్గురు భారత ఆర్చర్లు పతక రేసులో నిలవడం విశేషం.

ఫైనల్లో శీతల్.. కాంస్యం కోసం సరిత పోటీ:

సోమవారం జరిగిన కాంపౌండ్ వ్యక్తిగత విభాగం సెమీఫైనల్స్ మ్యాచ్‌లో శీతల్ దేవి 145-143 తేడాతో భారత్‌కే చెందిన సరితపై పోరాడి విజయం సాధించింది. దీంతో శీతల్ దేవి ఫైనల్ పోరులో కజకిస్థాన్‌కు చెందిన ఐజద సైడన్‌తో తలపడనుంది. సెమీస్‌లో ఓడిన సరిత కాంస్య పతకం (బ్రాంజ్ మెడల్) కోసం పోటీపడనుంది.

వరల్డ్ రికార్డు బద్దలు కొట్టిన శీతల్ - రాకేష్ జోడీ:

కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ విభాగంలో శీతల్ దేవి, రాకేష్ కుమార్ జోడీ సంచలన ప్రదర్శన చేసింది. క్వాలిఫికేషన్ రౌండ్‌లో ఏకంగా 1400 పాయింట్లు సాధించి, గతంలో తమ పేరిటే ఉన్న 1399 పాయింట్ల ప్రపంచ రికార్డును బద్దలు కొట్టారు. ఈ రికార్డు స్కోరుతో భారత జోడీ టోర్నీలో టాప్ సీడ్‌గా నిలిచింది.

కాంస్య పతక రేసులో తోమన్ కుమార్:

మరోవైపు కాంపౌండ్ మెన్స్ కేటగిరీ సెమీఫైనల్లో ప్రపంచ నంబర్ వన్ ఆర్చర్ తోమన్ కుమార్ ఓటమి పాలయ్యాడు. నువ్వా-నేనా అన్నట్లు సాగిన హోరాహోరీ పోరులో తోమన్ కుమార్ 144-146 తేడాతో ఇండోనేషియాకు చెందిన టాప్ సీడ్ కెన్ స్వగుమిలాంగ్ చేతిలో ఓటమి చవిచూశాడు. సెమీస్‌లో ఓడిపోయినప్పటికీ, తోమన్ కుమార్ కాంస్య పతకం కోసం పోటీపడనున్నాడు.

# పాకిస్థాన్ క్రికెట్‌లో మళ్లీ 'ఫిక్సింగ్' కలకలం?



**లార్డ్స్ టెస్టు ఓటమి తర్వాత పీసీబీ తీవ్ర నిర్ణయాలు..**
**ఇద్దరు ఆటగాళ్ల ఫోన్లు స్వాధీనం!**

బలగం టీవీ, హైదరాబాద్

పదహారేండ్ల క్రితం పాకిస్థాన్ క్రికెట్‌ను కుదిపేసిన 'స్పాట్ ఫిక్సింగ్' భూతం మరోసారి ఆ జట్టును వెంటాడుతోందా? ఇంగ్లండ్‌తో లార్డ్స్‌లో జరిగిన రెండో టెస్టులో బాబర్ అజామ్ సేన దారుణంగా ఓడిపోయిన అనంతరం చోటుచేసుకుంటున్న పరిణామాలు ఈ అనుమానాలకు బలాన్ని చేకూరుస్తున్నాయి.

రంగంలోకి పీసీబీ.. అంతర్గత దర్యాప్తునకు ఆదేశం:

ఈ మ్యాచ్ ముగిసిన వెంటనే పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (PCB) ఊహించని నిర్ణయాలు తీసుకుంది. కోచింగ్ సిబ్బందిపై వేటు వేయడంతో పాటు, ఏడుగురు ఆటగాళ్లను వెంటనే స్వదేశానికి వెనక్కి పిలిపించింది. మరోవైపు సెలక్షన్ ప్యానెల్ నుంచి మిస్బా ఉల్ హక్ తప్పుకోవడం సంచలనం సృష్టించింది. తాజాగా ఇద్దరు పాక్ ఆటగాళ్ల మొబైల్ ఫోన్లను పిసిబి తమ స్వాధీనంలోకి తీసుకుని, అంతర్గత విచారణకు ఆదేశించినట్లు తెలుస్తోంది.

ఇమామ్ గాయంపై అనుమానాలు:

పీసీబీలో కీలక బాధ్యతల్లో ఉన్న మాజీ క్రికెటర్ ఆకిబ్ జావేద్ ఈ అంశంపై స్పందిస్తూ — "ఓపెనర్ ఇమామ్ ఉల్ హక్ గాయం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ విషయంలో బోర్డు చాలా కఠినంగా వ్యవహరించాల్సి ఉంది. దీనిపై సమగ్రమైన దర్యాప్తు జరగాలి" అని వ్యాఖ్యానించారు.

కాగా, 2010లో కూడా ఇదే లార్డ్స్ మైదానంలో నాటి కెప్టెన్ సల్మాన్ భట్, బౌలర్లు మహ్మద్ ఆసిఫ్, మహ్మద్ ఆమిర్‌లు నో-బాల్స్ వేసి స్పాట్ ఫిక్సింగ్‌కు పాల్పడిన సంగతి తెలిసిందే. ఆ ఘటన తర్వాత మళ్లీ ఇప్పుడు లార్డ్స్ టెస్టులోనే ఫిక్సింగ్ నీడలు అలుముకోవడం పాక్ క్రికెట్‌లో తీవ్ర దుమారం రేపుతోంది.

# క్రాంతి గౌడ్‌పై పాక్ అభిమానుల దారుణ వ్యాఖ్యలు

బలగం టీవీ, హైదరాబాద్

ఏషియా కప్‌లో భాగంగా శనివారం (సెప్టెంబరు 5) భారత్, పాకిస్థాన్ మహిళా జట్ల మధ్య జరిగిన హై-వోల్టేజ్ మ్యాచ్‌లో తీవ్ర వివాదం చోటుచేసుకుంది. భారత స్టార్ ఫాస్ట్ బౌలర్ క్రాంతి గౌడ్‌ను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ అభిమానులు అసభ్యకర, లైంగిక వ్యాఖ్యలు (Sexist Chants) చేసిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఘటనపై క్రీడాభిమానులు, నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

జెండర్, రూపంపై హేయమైన వ్యాఖ్యలు:

'ఎక్స్' (ట్విట్టర్) లో వైరల్ అవుతున్న వీడియోలో.. గ్యాలరీలో ఉన్న పాకిస్థాన్ మద్దతుదారులు క్రాంతి గౌడ్ లింగం (జెండర్), శారీరక రూపంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, ఆమె పురుషుడంటూ హేళన చేసినట్లు వినపడుతోంది. క్రీడల్లో మహిళా అథ్లెట్లపై జరుగుతున్న ఇలాంటి శారీరక, లింగ వివక్ష వ్యాఖ్యలను క్రీడా ప్రపంచం ఖండిస్తోంది. అయితే, ఈ వీడియో తీసిన పరిస్థితులు, అందులో ఉన్న వ్యక్తుల వివరాలు అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది.

పాకిస్థాన్‌ను కుప్పకూల్చిన భారత స్పిన్నర్లు:

వివాదం పక్కనబెడితే, మైదానంలో మాత్రం భారత స్పిన్నర్లు చెలరేగి పాకిస్థాన్ జట్టును కేవలం 55 పరుగులకే ఆలౌట్ చేశారు. 55 పరుగులు అనేది మహిళల టీ20ల్లో పాకిస్థాన్‌కు అత్యల్ప స్కోరు కావడం గమనార్హం. శ్రీ చరణి (3/7), ప్రేమా రావత్ (3/9), దీప్తి శర్మ (2/5) పాక్ బ్యాటింగ్ ఆర్డర్‌ను దెబ్బతీశారు. ఈ మ్యాచ్‌లో క్రాంతి గౌడ్ 2 ఓవర్లలో 9 పరుగులు ఇచ్చింది.

అనంతరం 56 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని భారత్ 9 ఓవర్లలోనే ఛేదించి విజయం సాధించింది. హర్మన్‌ప్రీత్ కౌర్ (18 నాటౌట్), దీప్తి శర్మ (12 నాటౌట్) జట్టును విజేతగా నిలిపారు.

# ఇంగ్లండ్ జట్టు స్పెషలిస్ట్ మెంటార్‌గా కెవిన్ పీటర్సన్!

**వచ్చే ఏడాది ఆఫ్రికా వన్డే ప్రపంచకప్‌పై ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు కన్ను**

బలగం టీవీ, హైదరాబాద్

వచ్చే ఏడాది ఆఫ్రికా వేదికగా జరగనున్న ఐసీసీ వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు (ECB) కీలక నిర్ణయం తీసుకుంది. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్, స్టార్ బ్యాటర్ కెవిన్ పీటర్సన్ (KP)ను ఇంగ్లండ్ పురుషుల పరిమిత ఓవర్ల (వన్డే, టీ20) జట్లకు స్పెషలిస్ట్ మెంటార్‌గా నియమిస్తున్నట్లు సోమవారం ప్రకటించింది.

మెకల్లమ్ థింక్ ట్యాంక్‌లోకి పీటర్సన్:

ఈ నెల చివర్లో శ్రీలంకతో జరగనున్న టీ20, వన్డే సిరీస్‌ల నుంచి హెడ్ కోచ్ బ్రెండన్ మెకల్లమ్ నేతృత్వంలోని కోచింగ్ బృందంలో పీటర్సన్ చేరనున్నాడు. మార్కస్ ట్రెస్కోథిక్, టిమ్ సౌథీ, జీతన్ పటేల్, సారా టేలర్‌లతో కలిసి ఆయన విధులు నిర్వర్తించనున్నారు. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా పర్యటనలతో పాటు వచ్చే సమ్మర్‌లో పాకిస్థాన్, న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్‌లలోనూ పీటర్సన్ జట్టుతోనే ఉంటారు. 2025 ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు మెంటార్‌గా పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది.

దక్షిణాఫ్రికా పరిస్థితులపై అవగాహన ప్లస్ పాయింట్:

స్వతహాగా దక్షిణాఫ్రికాలో పెరిగిన పీటర్సన్‌కు అక్కడి పరిస్థితులపై పూర్తి అవగాహన ఉంది. ఇది వచ్చే ఏడాది సౌతాఫ్రికా, జింబాబ్వే, నమీబియా దేశాలు సంయుక్తంగా నిర్వహించనున్న ప్రపంచకప్‌కు ఇంగ్లండ్ జట్టుకు ఎంతో ప్రయోజనకరంగా మారనుంది.





# సౌతాఫ్రికా కెప్టెన్‌గా తెంబా బావుమా!

**క్వింటన్ డి కాక్, కోయెట్జీ పునరాగమనం.. రబాడా దూరం**

బలగం టీవీ, జోహన్నెస్‌బర్గ్

ఈ నెలలో ఆస్ట్రేలియాతో స్వదేశంలో జరగనున్న మూడు వన్డేల సిరీస్ కోసం సౌతాఫ్రికా 16 మంది సభ్యులతో కూడిన జట్టును ప్రకటించింది. ప్రొటీస్ జట్టు సారథిగా తెంబా బావుమాను ఎంపిక చేసినట్లు సోమవారం క్రికెట్ సౌతాఫ్రికా (CSA) వెల్లడించింది. నమీబియాతో జరగబోయే వన్డే సిరీస్‌కు విశ్రాంతి తీసుకున్న బావుమా, ఆస్ట్రేలియా సిరీస్ ద్వారా తిరిగి జట్టులోకి అడుగుపెడుతున్నాడు.

జట్టులోకి కీలక ఆటగాళ్లు:

ఈ సిరీస్ ద్వారా వికెట్ కీపర్ బ్యాటర్ క్వింటన్ డి కాక్, ఆల్‌రౌండర్ డేవిడ్ మిల్లర్ జట్టులోకి పునరాగమనం చేశారు. అలాగే 2023 వన్డే ప్రపంచకప్ తర్వాత వేగపంథ్ బౌలర్ గెరాల్డ్ కోయెట్జీకి మళ్లీ వన్డే జట్టులో చోటు దక్కింది. స్టార్ ఆల్‌రౌండర్ ఎయిడెన్ మార్క్‌రమ్ రెండో వన్డే నుంచి అందుబాటులో ఉంటాడని బోర్డు తెలిపింది.

గాయంతో రబాడా దూరం.. సిరీస్ షెడ్యూల్:

గాయం కారణంగా సౌతాఫ్రికా స్టార్ ఫాస్ట్ బౌలర్ కాగిసో రబాడా ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. దక్షిణాఫ్రికా-ఆస్ట్రేలియా జట్ల మధ్య సెప్టెంబరు 24, 27, 30 తేదీల్లో మూడు వన్డే మ్యాచ్‌లు జరగనున్నాయి. అనంతరం ఇరు జట్ల మధ్య వచ్చే నెలలో 3 టెస్టుల సిరీస్ నిర్వహించనున్నారు.

దక్షిణాఫ్రికా వన్డే జట్టు:

కెప్టెన్: తెంబా బావుమా

ఆటగాళ్లు: ఒట్నీల్ బార్ట్‌మన్, కోర్బిన్ బాష్, మాథ్యూ బ్రీట్జ్కే, గెరాల్డ్ కోయెట్జీ, క్వింటన్ డి కాక్, టోనీ డి జోర్జి, జార్న్ ఫోర్టుయిన్, మార్కో జాన్సన్, కేశవ్ మహారాజ్, క్వేనా మఫాకా, ఎయిడెన్ మార్క్‌రమ్, డేవిడ్ మిల్లర్, లుంగి ఎన్గిడి, ర్యాన్ రికిల్టన్, ట్రిస్టన్ స్టబ్స్.

# భారత్—జపాన్ టీ20 మ్యాచ్ ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ విస్తరణకు కీలక అడుగు!

**బిసిసిఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడి..**
**సెప్టెంబరు 22న చారిత్రక పోరు**


బలగం టీవీ, హైదరాబాద్

క్రికెట్‌ను సాంప్రదాయ సరిహద్దులు దాటించి, అంతర్జాతీయ స్థాయిలో ప్రపంచ క్రీడగా మార్చడంలో ఈ నెలలో జరగబోయే భారత్–జపాన్ చారిత్రక టీ20 మ్యాచ్ ఒక మైలురాయిగా నిలవనుందని బీసీసీఐ (BCCI) కార్యదర్శి దేవజిత్ సైకియా ఆశాభావం వ్యక్తం చేశారు. ఆసియా క్రీడలకు ముందు సెప్టెంబరు 22న జపాన్‌లోని టోచిగి ప్రిఫెక్చర్‌లోని సానో ఇంటర్నేషనల్ క్రికెట్ గ్రౌండ్‌లో ఈ మ్యాచ్ జరగనుంది.

సుజుకీ కప్ రూపంలో ప్రత్యేక మ్యాచ్:

భారత్ - జపాన్ దౌత్య సంబంధాలకు 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా 'సుజుకీ కప్' పేరిట ఈ మ్యాచ్‌ను నిర్వహిస్తున్నారు. ఐసీసీ (ICC) ఛైర్మన్ జే షా ఆలోచనల మేరకు క్రికెట్‌ను కొత్త ప్రాంతాలకు తీసుకెళ్లే ప్రయత్నాల్లో భాగంగానే ఈ చారిత్రక మ్యాచ్ రూపుదిద్దుకుందని సైకియా పేర్కొన్నారు.

సామాజిక మాధ్యమం 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా సైకియా స్పందిస్తూ —



"సెప్టెంబరు 22న జరిగే ఈ మ్యాచ్ కొత్త ప్రేక్షకులను క్రికెట్‌కు చేరువ చేస్తుంది. ఒలింపిక్స్ వైపు క్రికెట్ అడుగులు వేస్తున్న తరుణంలో, ఆటను మరింత విస్తృతం చేయడం, అందరికీ అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యం" అని పేర్కొన్నారు.

ఆసియా క్రీడలకు ముందు ఆసరా:

ప్రస్తుతం ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో భారత్ నంబర్-1 స్థానంలో ఉండగా, జపాన్ 41వ స్థానంలో ఉంది. సెప్టెంబరు 19 నుంచి ప్రారంభమయ్యే ఐచి-నాగోయా ఆసియా క్రీడల్లో నేరుగా క్వార్టర్ ఫైనల్స్ ఆడనున్న భారత జట్టుకు జపాన్ పరిస్థితులకు అలవాటు పడేందుకు ఈ మ్యాచ్ ఎంతగానో ఉపయోగపడనుంది.

శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలో బరిలోకి దిగుతున్న భారత జట్టులో తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), సంజూ శాంసన్, టీనేజ్ సంచలనం వైభవ్ సూర్యవంశీ వంటి కీలక ఆటగాళ్లు ఉన్నారు. భారత జట్టు సెప్టెంబరు 28న ఆసియా క్రీడల్లో తన తొలి మ్యాచ్ (క్వార్టర్ ఫైనల్) ఆడనుంది.

# ఫామ్ లేమితో కొట్టుమిట్టాడుతున్న లబూషేన్‌కు దక్కిన ఛాన్స్

**సఫారీ సిరీస్‌కు ఆసీస్ టెస్టు జట్టు ప్రకటన!**
**అక్టోబరులో దక్షిణాఫ్రికాతో డబ్ల్యూటీసీ పోరు..**
**టీ20 సంచలనం కొన్నొల్లీకి చోటు**

బలగం టీవీ, హైదరాబాద్

గత కొంతకాలంగా తీవ్ర ఫామ్ లేమితో విమర్శలు ఎదుర్కొంటున్న స్టార్ బ్యాటర్ మార్నస్ లబూషేన్‌పై ఆస్ట్రేలియా క్రికెట్ సెలెక్టర్లు మరోసారి నమ్మకం ఉంచారు. స్వదేశంలో ఇటీవల బంగ్లాదేశ్‌పై జరిగిన సిరీస్‌లో (1, 13, 4 పరుగులు) దారుణంగా నిరాశపరిచిన లబూషేన్‌పై వేటు వేయాలనే డిమాండ్లు వచ్చినప్పటికీ, దక్షిణాఫ్రికాతో జరగబోయే కీలకమైన డబ్ల్యూటీసీ (WTC 2025-27) టెస్టు సిరీస్‌కు అతడిని ఎంపిక చేశారు. గడిచిన మూడేళ్లలో 41 ఇన్నింగ్స్‌ల్లో ఒక్క శతకం కూడా సాధించని లబూషేన్‌కు ఇది చివరి అవకాశమని విశ్లేషకులు భావిస్తున్నారు.

జట్టులోకి కొత్త ముఖాలు.. ఓపెనర్‌గా రెన్‌షా:

2018 తర్వాత తొలిసారిగా దక్షిణాఫ్రికా గడ్డపై టెస్టు సిరీస్ ఆడనున్న ఆస్ట్రేలియా జట్టులో పలు కీలక మార్పులు చోటుచేసుకున్నాయి.

మాథ్యూ రెన్‌షా: ఓపెనర్‌గా చోటు దక్కించుకున్న రెన్‌షా, ట్రావిస్ హెడ్‌తో కలిసి ఆసీస్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించే అవకాశం ఉంది.

కూపర్ కొన్నొల్లీ: టీ20ల్లో విధ్వంసకర ఇన్నింగ్స్‌లతో మెరుస్తున్న యువ ఆటగాడు కూపర్ కొన్నొల్లీని సుదీర్ఘ ఫార్మాట్‌కు సిద్ధం చేసే క్రమంలో స్క్వాడ్‌లోకి తీసుకున్నారు.

స్పిన్ దళం: సీనియర్ స్పిన్నర్ నాథన్ లియాన్‌కు తోడుగా మాథ్యూ కుహ్నెమన్‌ను రెండో స్పిన్నర్‌గా ఎంపిక చేశారు.

సిరీస్ షెడ్యూల్ వివరాలు:

ప్యాట్ కమిన్స్ సారథ్యంలోని ఆస్ట్రేలియా జట్టు అక్టోబరులో దక్షిణాఫ్రికాలో పర్యటించనుంది.



మొదటి టెస్టు: అక్టోబర్ 9 (కింగ్స్‌మీడ్, డర్బన్)
రెండో టెస్టు: అక్టోబర్ 18
మూడో టెస్టు: అక్టోబర్ 27

ఆస్ట్రేలియా టెస్టు జట్టు:

మాథ్యూ రెన్‌షా, ట్రావిస్ హెడ్, మార్నస్ లబూషేన్, స్టీవ్ స్మిత్, జోష్ ఇంగ్లిస్, కూపర్ కొన్నొల్లీ, కామెరూన్ గ్రీన్, బ్యూ వెబ్‌స్టర్, అలెక్స్ క్యారీ (వికెట్ కీపర్), ప్యాట్ కమిన్స్ (కెప్టెన్), మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్, స్కాట్ బోలాండ్, మైఖేల్ నాసిర్, నాథన్ లియాన్, మాథ్యూ కుహ్నెమన్.

## ఛాంపియన్స్ లీగ్ మ్యాచ్‌ల్లో నేపాల్ వరద బాధితులకు నివాళి

బలగం టీవీ, జోహన్నెస్‌బర్గ్

నేపాల్‌లో ఇటీవల సంభవించిన భారీ వర్షాలు, నాశనకరమైన మెరుపు వరదలు మరియు కొండచరియలు విరిగిపడటంతో ప్రాణాలు కోల్పోయిన బాధితులకు యూరోపియన్ ఫుట్‌బాల్ సమాఖ్య (UEFA) సంఘీభావం తెలిపింది. ఈ వారం జరగనున్న 18 యూఈఎఫ్‌ఏ ఛాంపియన్స్ లీగ్ మ్యాచ్‌లు ప్రారంభమయ్యే ముందు నిమిషం పాటు మౌనం పాటించి నివాళులర్పించనున్నట్లు సోమవారం ప్రకటించింది.

ఈ సందర్భంగా మైదానాల్లో నేపాల్ ప్రజలకు మద్దతుగా 'యూ ఆర్ నాట్ అలోన్ నేపాల్' (మీరు ఒంటరి కాదు నేపాల్) అనే నినాదంతో కూడిన బ్యానర్లను ప్రదర్శించనున్నారు. ఈ విషాదం నుండి కోలుకుంటున్న నేపాల్ ప్రజలకు యూఈఎఫ్‌ఏ అధ్యక్షుడు అలెగ్జాండర్ సెఫెరిన్ తన సానుభూతిని వ్యక్తం చేస్తూ, వారికి తగిన ధైర్యం, మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

మొరాకో భూకంపం, లిబియా వరదల సమయంలో కూడా యూఈఎఫ్‌ఏ యూరప్ యేతర ప్రకృతి విపత్తు బాధితులకు ఇలాగే నివాళులర్పించిన విషయాన్ని గుర్తుచేశారు.

నేటి నుంచే లీగ్ మ్యాచ్‌లు:

మంగళవారం నుంచి ప్రారంభం కానున్న ఛాంపియన్స్ లీగ్‌లో ప్రతిరోజూ 6 మ్యాచ్‌లు చొప్పున వరుసగా మూడు రోజుల పాటు 18 మ్యాచ్‌లు జరగనున్నాయి. తొలిరోజు జరగనున్న ప్రధాన మ్యాచ్‌లలో రియల్ మాడ్రిడ్, ఇంటర్ మిలన్ జట్లు తలపడనున్నాయి.

బలగం TV BALAGAM
balagamtv100@gmail.com



# షారుఖ్ ఖాన్ 'కింగ్'లో మరో క్రేజీ కాంబో..



## రాణి ముఖర్జీ, అభిషేక్ బచ్చన్ జోడీపై ఆసక్తికర టాక్!

బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నారు. ముఖ్యంగా ఆయన హీరోగా తెరకెక్కుతున్న స్టైలిష్ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా 'కింగ్' పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. యాక్షన్, గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు. మరోవైపు ఈ చిత్రంతో షారుఖ్ కుమార్తె సుహానా ఖాన్ తొలిసారి వెండితెరపై అడుగుపెడుతుండటంతో సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది. ఇప్పటికే స్టార్ కాస్టింగ్‌తో హైప్ తెచ్చుకున్న ఈ సినిమాకు సంబంధించి తాజాగా మరో ఆసక్తికరమైన వార్త బాలీవుడ్‌లో చక్కర్లు కొడుతోంది. ప్రముఖ నటులు రాణి ముఖర్జీ, అభిషేక్ బచ్చన్ 'కింగ్'లో కలిసి కనిపించబోతున్నారనే టాక్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. మీడియా కథనాల ప్రకారం.. 'కింగ్' సినిమాలో రాణి ముఖర్జీ, అభిషేక్ బచ్చన్‌లను ఒక జోడీగా చూపించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన రాలేదు. రాణి, అభిషేక్ గతంలో పలుమార్లు కలిసి నటించారు. 'బంటీ ఔర్ బబ్లీ', 'కభీ అల్విదా నా కెహ్నా', 'లాగా చునరీ మే దాగ్' వంటి సినిమాల్లో వీరిద్దరి కాంబినేషన్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా 'బంటీ ఔర్ బబ్లీ'లో వీరి కెమిస్ట్రీకి మంచి స్పందన లభించింది. దీంతో చాలా కాలం తర్వాత మరోసారి ఈ జోడీ తెరపై కనిపించబోతుందనే వార్త అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఇక 'కింగ్' సినిమాలో మరో స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణె కూడా కీలక పాత్రలో కనిపించనున్నట్లు ఇప్పటికే సమాచారం ఉంది. షారుఖ్, దీపికా కాంబినేషన్‌కు బాలీవుడ్‌లో ప్రత్యేక క్రేజ్ ఉన్న సంగతి తెలిసిందే. వీరిద్దరూ గతంలో 'ఓం శాంతి ఓం', 'చెన్నై ఎక్స్‌ప్రెస్', 'పఠాన్' వంటి సినిమాల్లో కలిసి నటించారు. దీంతో 'కింగ్'లో దీపికా పాత్ర ఎలా ఉండబోతోందన్న దానిపై కూడా అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. అదే సమయంలో షారుఖ్ కుమార్తె సుహానా ఖాన్‌కు కూడా ఈ సినిమా అత్యంత కీలకంగా మారనుంది. ఇప్పటికే ఓటీటీ ప్రాజెక్ట్‌లతో నటిగా పరిచయమైన సుహానా.. 'కింగ్'తో తొలిసారి థియేటర్లలో ప్రేక్షకులను పలకరించనుంది. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'కింగ్'ను భారీ యాక్షన్ అంశాలతో రూపొందిస్తున్నట్లు సమాచారం. స్టైలిష్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో షారుఖ్ పాత్ర చాలా పవర్‌ఫుల్‌గా ఉండబోతుందని బాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇప్పటికే 'కింగ్' సినిమాపై ఉన్న క్రేజ్‌కు మరో ఉదాహరణగా భారీ బిజినెస్ వార్తలు వినిపిస్తున్నాయి. ఇండియా థియేట్రికల్ హక్కులు ఏకంగా రూ.250 కోట్లకు అమ్ముడైనట్లు బాలీవుడ్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

# విజయ్ సేతుపతి, సాయిపల్లవి లుక్ అదిరింది







తెలుగు, తమిళ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ ఉన్న యాక్టర్లలో టాప్‌లో ఉంటారు విజయ్ సేతుపతి, సాయి పల్లవి. ఈ ఇద్దరూ రొమాంటిక్ డ్రామాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారని తెలిసిందే. థగ్ లైఫ్ డిజాస్టర్ తర్వాత లెజెండరీ డైరెక్టర్ మణిరత్నం కాంపౌండ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో అంచనాలు పెరిగిపోతున్నాయి. కాగా ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర వార్త బయటకు వచ్చింది. ఈ మూవీకి ×అయిఖ ఎవశ్రీశ్రీఖఎ అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. లీడ్ పెయిర్‌పై డిజైన్ చేసిన మోషన్ పోస్టర్‌ను కూడా లాంచ్ చేశారు. ఈ చిత్రాన్ని 2027 జనవరిలో విడుదల చేయనున్నట్టు కూడా ప్రకటించారు. ఇప్పటికే ఈ మూవీ డిజిటల్ రైట్స్‌ను పాపులర్ ఓటీటీ ప్లాట్ ఫాం నెట్‌ఫ్లిక్స్ సొంతం చేసుకుంది. ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్, ఇండియా టాకీస్ బ్యానర్లతో కలిసి మద్రాస్ టాకీస్ తెరకెక్కిస్తోంది. ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ మ్యూజిక్ అందిస్తున్నాడు. విజయ్ సేతుపతి ఇప్పటికే మణిరత్నంతో ఓ సినిమా చేశాడని తెలిసిందే. అయితే సాయి పల్లవి కెరీర్‌లో మణిరత్నంతో కలిసి చేస్తున్న తొలి సినిమా ఇదే.

మరి బ్యాక్ టు బ్యాక్ ఫ్లాపుల మధ్య ఉన్న మణిరత్నంకు ఈ రొమాంటిక్ డ్రామా ఎలాంటి కమ్ బ్యాక్ ఇస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

# యాక్షన్ మోడ్‌లో దేవరకొండ..



## ఈ నెల 9న 'రణబాలి' టీజర్


అగ్ర కథానాయకుడు విజయ్ దేవరకొండ సినిమా షూటింగ్స్‌లో క్షణం తీరిక లేకుండా ఉన్నారు. ప్రస్తుతం ఆయన రణబాలి, రౌడీ జనార్దన చిత్రాలు చేస్తున్న విషయం తెలిసిందే. 'రణబాలి' అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. రష్మిక మందన్న కథానాయిక. రాహుల్ సంకృత్యాన్ దర్శకుడు. ఈ నెల 9న ఈ సినిమా టీజర్‌ని విడుదల చేయనున్నట్టు మేకర్స్ ప్రకటించారు. విజయ్ దేవరకొండ నటిస్తున్న మరో ప్రతిష్టాత్మక చిత్రం 'రౌడీ జనార్దన' విషయానికొస్తే.. ఈ సినిమా ఎంట్రీ సీక్వెన్స్ కోసం ప్రస్తుతం భారీ సెట్స్ వేస్తున్నారట. ఈ సీక్వెన్స్‌లో విజయ్‌తో పాటు నలభైమంది ఫైటర్స్ కూడా భాగం కానున్నారని తెలిసింది. విజయ్ గెటప్ కూడా కొత్తగా ఉంటుందని తెలుస్తున్నది. ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ ఈ సినిమాకు హైలైట్‌గా నిలువనున్నదని, ఆ ఎపిసోడ్‌లో విజయ్ ఫుల్ యాక్షన్ మోడ్‌లో కనిపిస్తారని మేకర్స్ చెబుతున్నారు. సీనియర్ హీరో రాజశేఖర్ ఇందులో కీలక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. కీర్తి సురేశ్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని దిల్‌రాజు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. డిసెంబర్‌లో సినిమా విడుదల కానున్నట్టు వినికిడి.

# జీవిత దృక్కోణం మారింది



అగ్ర కథానాయిక సమంతలో ఆధ్యాత్మిక భావాలు ఎక్కువ. తరచూ పుణ్యక్షేత్రాల్ని సందర్శిస్తూ ఆ విశేషాల్ని అభిమానులతో పంచుకుంటుంది. త్వరలో ఆమె తల్లి కాబోతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సమంత ఇటీవలే కోయంబత్తూరులోని ఈశా యోగా కేంద్రాన్ని సందర్శించింది. గత కొన్నేళ్లుగా ఆమె ఈ కేంద్రంతో అనుబంధాన్ని కొనసాగిస్తున్నది. దర్శకనిర్మాత రాజ్ నిడిమోరును ఇక్కడే వివాహం చేసుకుంది. ఈశా యోగా కేంద్రాన్ని సందర్శించిన అనుభవాన్ని ఇన్‌స్టాగ్రామ్ ద్వారా అభిమానులతో పంచుకుంది సమంత. ఐదేళ్ల క్రితం ఈశా కేంద్రంలో అడుగుపెట్టిన రోజు నుంచి తన జీవిత దృక్కోణం మొత్తం మారిపోయిందని ఆనందం వ్యక్తం చేసింది. కొత్త విషయాల్ని తెలుసుకోవడంతో పాటు ఆధ్యాత్మిక మార్గాన్ని మరింత విస్తృతపరచుకోవడానికి ఇదొక వేదికలా ఉపయోగపడిందని చెప్పింది. 'మన జీవితాన్ని ఆనందమయం చేసే వ్యక్తుల్ని కలవడం, ప్రదేశాన్ని సందర్శించడం గొప్ప అనుభవం. నా బలాలు, బలహీనతలు, పరిమితులు ఏమిటో ఈ ప్రయాణంలో తెలుసుకున్నా. ఇక్కడికి వచ్చిన ప్రతీసారి ఇంకా నేర్చుకోవాల్సింది చాలా ఉందనే భావన కలుగుతుంది' అని సమంత తన పోస్ట్‌లో పేర్కొన్నది.

# లార్డ్ వెంకటేశ్వరుని పాత్రలో జయం రవి..



## మంచు మనోజ్ క్లారిటీ ఇచ్చేశాడోచ్..!

రాకింగ్ స్టార్ మంచు మనోజ్ తెలుగు ప్రేక్షకులకు వినోదాన్ని అందించేందుకు రెడీ అవుతున్నాడు. ప్రస్తుతం వడ్డీ కాసుల వాడ సినిమాలో నటిస్తున్నాడు. మిడిల్ క్లాస్ బ్యాక్ డ్రాప్‌లో రాబోతున్న ఈ సినిమా కామెడీ బ్యాక్ డ్రాప్‌లో రాబోతుంది. ఈ సినిమాలో కోలీవుడ్ స్టార్ యాక్టర్ జయం రవి లార్డ్ వెంకటేశ్వరుని పాత్రలో నటించబోతున్నాడని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. కార్తీ నటిస్తోన్న సర్దార్ 2 ప్రమోషన్స్ ఇంటర్వ్యూలో ఆసక్తికర వార్తను షేర్ చేసుకున్నాడు మంచు మనోజ్. జయం రవి లార్డ్ వెంకటేశ్వరుడిగా కనిపించబోతున్నారని అధికారికంగా ప్రకటించేశాడు. అంతేకాదు లార్డ్ వెంకటేశ్వరుడి పాత్రకు జయం రవి లుక్ పర్‌ఫెక్ట్‌గా సూట్ అయిందని చెప్పాడు మనోజ్. ఫన్ ఎంటర్‌టైనర్‌గా రాబోయే ఈ సినిమాలో జయం రవి జాయిన్ కావడం ప్రేక్షకులను థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్ అందించబోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తేజ్ ఉప్పలపాటి రైటర్ కమ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తుండగా.. కిశోర్ గరికిపాటి, అజయ్ సుంకర, దాయ పన్నెం సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.

